VISALAANDHRA VIJAYAWADA—Phone No 376

రిజిష్టర్డు నెం. 6097 4 పేజీలు: ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 1 ★ విజయవాడ మంగళవారం, జనవరి 27, 1953 ★ సంచిక 216

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - -
- ఫర్ ఎ పీపుల్సు డెమోక్రసీ"

[ప్రకటంలోని 19 భాషలలో ప్రతివారం వెలువడే కామన్ ఫారం పత్రిక]

ఇంగ్లీషు ప్రతి సంవత్సరం చందా నాలుగు రూపాయలు మాత్రమే

ఈ క్రింది అడ్రసుకు చందా పంపితే సరాసరి క్షుభ్రాలెస్టువగరం నుండి మీకు పోస్టు చేయబడుతుంది

పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్ బొంబాయి 4

అనంతపురంలో జస్టిస్ వాంచూ

అనంతపుర, జనవరి 26

జస్టిస్ వాంచూ గుత్తినుండి నేడిక్కడకు వచ్చినపుడు "ఆంధ్ర ప్రాంతంలోనే ఆంధ్ర రాజధాని", "ఉగాదినాటికి రాష్ట్ర ఏర్పడాలి" అనే నినాదాలతో ప్రజలు అతి దర్శనగతం ఇచ్చారు "కర్నూలే రాజధాని" అనికూడా కొందరు నినాదాలు చేశారు. అన తరం అర్బన్ ఇజ్జీ గ్ కాలేజీ భవనాలను, జిల్లాకోర్టును, అధికారుల నివాసానికి అనువైన ఖాళీ ప్రదేశాలను వాంచూ పరిశీలించారు. కాపుల సభ్యులు, మున్సిపల్ కౌన్సిల్, జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఇతర ప్రజాసంస్థల మెమొరాండమలు సమర్పించారు.

నూతనాంధ్రరాష్ట్ర ఉద్యోగాలలో ఆంధ్రులకే మొదటిప్రాధాన్యత

ఇవ్వాలని 3 వ రాష్ట్ర నాన్ గజిటెడ్ ఉద్యోగుల మహా సభలో తీర్మానం ఆమోదం

ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ వుండాలని సూచన

ఏలూరు, జనవరి 25

నూతనాంధ్రరాష్ట్రంలో ప్రభుత్వోద్యోగాలవిషయంలో మొదటిప్రాధాన్యత ఆంధ్రవుద్యోగులకే యివ్వాలని కోరుతూ నేడిక్కడ సమావేశమైన 3 వ ఆంధ్ర రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల మహాసభ తీర్మానించింది

ఈ సందర్భంలో జస్టిస్ వాంచూతో యీ క్రింది మెమొరాండంను సమర్పించాలని కూడా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మెమొరాండంను తూర్పు కృష్ణా యస్ జి ఓ సంఘ కార్యదర్శి శ్రీ వి వి యస్ సోమయాజులుగారు ప్రతిపాదించారు. చర్చా సంతరం కొన్ని మార్పులతో మెమొరాండం ఆమోదించబడింది.

మెమొరాండంలో యీ క్రింది విషయాలు పొందుపరచబడ్డాయి.

"కె ఎం పి పిపోర్టులో ఇచ్చిన అంకెలనుబట్టి రాష్ట్రంలోనూ, సెక్రటేరియట్‌లోనూ వున్న గెజిటెడ్ ఉద్యోగులలో మాటికి 15 వంతులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులలో 14 వంతులు మాత్రమే ఆంధ్రు లున్నారని తెలుస్తుంది 17-7 85 వ తేదీన వెలువడిన 1166 జి ఎస్ సంఖ్యగల జి ఓ లో ఆంధ్రుల సంఖ్య మూడో వంతువుండాలని చెప్పబడి ది మదరాసు మినిస్టీరియల్ సర్వీస్ రూల్సులో 29 వ రూలు, మద్రాసు సెక్రటేరియట్ సర్వీస్ రూల్సులో 30 తది అనే విషయాన్ని తెలుపుతున్నాయి

"ఎన్నో ప్రభుత్వ శాఖలలో-(ఉదా॥ సర్వే, భూమి రికార్డులు) ఆంధ్రులకు ఉద్యోగాలు లేనేలేవు పబ్లిక్ వర్క్సు, ఇంజనీరింగ్, లోకల్ ఫండు అకౌంట్సు, ఆడిట్ మొదలయిన శాఖలలో ఆంధ్రులు చాలతగ్గిపుండటే పోన్నారు దీనివలన ఆయా శాఖలలోని ఉద్యోగుల అభివృద్ధి అరికట్టబడుతూంది వారికి క్రికి విని యోగ కలిగకుండా పోతుంది.

"రాష్ట్రంలోను, సెక్రటేరియట్ ఆఫీసులలోను ఆంధ్రులసంఖ్య తక్కువగా వుండడాన్ని అవకాశంగా తీసుకొని కొత్తరాష్ట్రంలో పైవారిని ఉద్యోగాలలోకి తీసుకొనే ప్రమాదంవుంది ఆంధ్రులకు పొడుగునా అన్యాయం జరుగుతూ వచ్చింది. అందువేత వారికి న్యాయంగా కలగవలసిన సౌకర్యాలను ఇప్పుడేనా కలిగించాలి లేకపోతే నూతనరాష్ట్రం ఏర్పడడంలోని ఉద్దేశమే విఫలం అవుతుంది.

తెలుగు మాతృభాషగా కలవారే ఆంధ్రులు

"ఆంధ్రుడనేపదం చాలా విశాలంగా తీసికోబడుతూంది. తెలుగు, భాషయనూ, చదవటమూ మాత్రం నేర్చిన వారల్లా ఆంధ్రులగానే లెక్కించబడుతున్నారు. దీనివలన ఆంధ్రోద్యోగులు నష్టపడుతున్నారు కనుక ఆంధ్రుడెవ్వరు, కాదెవ్వరు అనేది నిర్ణయించడానికి అతని మాతృభాష తెలుగేనాయనేది చూసి, నిర్ణయించాలి ఆ ప్రదేశాలని ముస్లిములను ఆంధ్రులను గానే చూడాలి కనుక నూతన రాష్ట్రంలో ఉద్యోగాల విషయము వచ్చినప్పుడు వీరిని గమనించాలని మా కోరిక

"మాతృభాషలో పరిపాలనాధ్యక్షవహారాలను నడిపి చదివి కొరకేనూతనరాష్ట్ర నిర్మాణంలో ప్రధానోద్దేశం ప్రభుత్వ శాఖల ప్రధానోద్యోగులుగా ఆంధ్రులు తీసికోబడితే ఈ వుద్దేశం విఫలం అవుతుంది అన్నిశాఖలలోని వుద్యోగాలలో ప్రధాన స్థానాలలోనూ అన్నిటా ఆంధ్రులనే నియమించడం చాలా అవసరం

ప్రభుత్వ కర్తవ్యం

నూతన రాష్ట్రంలో ఆంధ్రోద్యోగుల రక్షణకు ఈ దిగువ రక్షణలు కల్పించాలని కోరుతున్నాము

క ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వుండాలి దానికి ఆంధ్రులనే నియమించాలి

చ (అ) ఆంధ్ర రాష్ట్రంలోని శాఖల కెందరెందరు ఉద్యోగు లవసరమో మొదటనే నిర్ణయించాలి

(ఆ) ఆ సంఖ్య తేలుస్తే, ఆయా శాఖలలో ఎందరెందరువని చేస్తున్నారో, ఎందరు కొత్తవారుశాఖలో తేల్చుకోవచ్చును

(ఇ) ఉద్యోగాలలోకి అవసరమైన వారిని ఆంధ్రదేశంలోంచే తీసుకోవాలి ఆంధ్రదేశంలో సమర్థులు, అర్హులు పెక్కుమంది వున్నారు.

టి ప్రభుత్వ శాఖల నిర్వాహణకు అవసరమయిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులను తీసుకొనేటందుకు ఈ దిగువ పద్ధతులనవలంబించాలి

అ మద్రాసు సెక్రటేరియటునుంచి ఇతర రాష్ట్ర అధికారులనుంచీ ప్రమోషను పొందో, ఇతర విధంగానో జిల్లాలకు పంపిన ఆంధ్రులను తమ మొదటి ఆఫీసులకు పిలిపించాలి (వారి మొదటి స్థానాలను రద్దుకరచకు లేకే) అలా చేయడంవలన దిగువ వుద్యోగాలలోకి ఆంధ్రులనే తీసుకోవడం సాధ్యం అవుతుంది

ఆ సెక్రటేరియటులోను, ఇతర రాష్ట్ర ఆఫీసులలోను వున్న విద్యార్హత గల ఆంధ్రులకు వారి పైవుద్యోగాల నివ్వాలి

వయః పరిమితి పెంచాలి

ఇ పైసూత్రాలను అనుసరించి, ఆంధ్రోద్యోగులు కొరతఏర్పడితే సాంతిక స్వభావంగల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ వుద్యోగాలకు రిటైర్ అయిన ఆంధ్రోద్యోగులనే నియమించాలి

మరు పరిమితి నిబంధనలను సడలించి వారిని నియమించాలి పరిపాలనా దృష్ట్యా వారిని 60 ఏళ్ళు వచ్చేవరకూ ఉద్యోగాలలో వుంచవచ్చు కేంద్ర ప్రభుత్వోద్యోగాలలోని ఐ ఎ ఎస్, ఐ పి ఎస్ ఉద్యోగులకు అవధిమితిని అనుసరిస్తున్నారు ఇతరులను తీసుకోవడంవన్న ఇలాచేస్తే ప్రభుత్వోద్యోగాలలోని ఆంధ్రయువకులకు త్వరలోనే అభివృద్ధి కలుగుతుంది

ఈ ఇంక సాంకేతికములుగాని ఇతర ఉద్యోగాలలోకి న్యాయశాఖలోను, సివిల్ సర్వీసులలోను పనిచేసే ఆంధ్రులను తీసుకోవాలి ఇక్కడ ఒక్కవిషయం గమనించాలి మూడ్నయి మంది డిప్యూటీ కలెక్టరులను తెలుగు దేశానికి తిప్పి పంపేశారు కాని ఆ త్రోతర ప్రాంతాలలోకి పంపివేయబడినవారి సంఖ్య అయిదు మాత్రమే డిప్యూటీ కలెక్టర్లను పైవుద్యోగాలకు తీసుకొనకపోతే ఎన్నో స్థానాలలో పనిచేస్తున్న వారిని కిందికి నెట్టబడి కష్టముంది. దీని దెబ్బ నాన్ గెజిటెడ్ వుద్యోగులకు కూడా తగులుతుంది

త క్రింది వుద్యోగాలలోకి ఎంకరినో సూపరింటెండెంట్లను, అప్పర్, లోయర్ డివిజన్ గుమాస్తాలను, స్టెనోగ్రాఫర్లను తీసుకోవలసివుంటుంది వీరికి కూడా మద్రాసులోనయినా ఆంధ్రులు ఎందరో దొరుకుతారు ప్రతి రాష్ట్ర శాఖకు జిల్లాలలో ఉపశాఖలున్నాయి వారిలో ఎందరో తెలుగువాళ్లు పనిచేస్తున్నారు వాళ్ళకి అనుభవంవుంది అర్హతవుంది వారిని ఆంధ్ర సెక్రటేరియట్‌కు, ఇతర రాష్ట్ర కార్యాలయాలకు తీసుకోవచ్చు

ప ఒకవేళ హైకోర్టు ఉమ్మడిగానే వుండాలని నిర్ణయిస్తే ఆంధ్ర భాగంలో ఆంధ్రులనే ఉద్యోగులనుగా నియమించాలి

గ కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో జనాభా ప్రాతిపదికపై ఆంధ్రులను నియమించాలి

మరకా మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రేతరోద్యోగుల సంఖ్య ఎక్కువగా వుంటే 4-12 34 నాటి 1224 పబ్లిక్ సర్వీస్ జి ఓ ప్రకారం వారి విషయం ఆలోచించాలి ఆ రాష్ట్రంలోనే అవసరమైతే ఉద్యోగస్థానాలు పెంచుకొని వారిని నియమించుకోవచ్చును"

సౌరాష్ట్రంలో క్రూర నిర్బంధ విధానం

అసమ్మతిగా 'జైహింద్' పత్రిక హర్తాళ్

రాజకోట, జనవరి 25

జనవరి 28 వ తేదీన రాజకోటలో ప్రజల సభపై పోలీసులు క్రూరంగా లాఠీచార్జి చేయడంపట్ల తన అసమ్మతిగా, రేపు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో తమ పత్రిక వెలువడదని సౌరాష్ట్రంలోని "జైహింద్" అనే గుజరాతీ దిన పత్రిక ప్రకటించింది.

ఈ రోజు "జైహిం ద్" పత్రిక తన ప్రథమపుటలో సంపాదకీయాన్ని ప్రచురించుకూ "లాఠీ చార్జీలు, పోలీసు కాల్పుల మధ్య రిపబ్లిక్ ఉత్సవాలు జరుపమని ప్రజలను కోరడం ప్రజాస్వామిక్యాన్ని హేళనచేయడమే కాగలదని" పేర్కొన్నది

నళినీరంజన్ సర్కార్ మరణం

కలకత్తా, జనవరి 25

శ్రీ నళినీరంజన్ సర్కార్ ఈ రోజు పాయింత్రం మరణించారు.

నళినీరంజన్ సర్కార్ కైస్రాయి కార్యనిర్వాహక వర్గంలో ఆర్థిక సభ్యుడుగాను, బెంగాల్ ఆర్థిక మంత్రిగాను పనిచేశారు

విశాలాంధ్ర విధికి ప్రథమ కానుక

వెయ్యిన్నూట పదహార్లు విరాళం

గుంటూరు, జనవరి 25

గుంటూరు జిల్లా, నంబూరు వాస్తవ్యులు శ్రీ జొన్నల అంజిరెడ్డిగారు విశాలాంధ్ర నిధికి వెయ్యి నూటపదహార్లు ఇస్తూ, ఈ క్రింది సందేశం పంపారు

"పీడిత ప్రజానీకానికి అవిరామంగా కృషిచేస్తూ ఉన్న 'విశాలాంధ్ర' దిన పత్రికకు నేను రు 1116/- కానుకగా ఇస్తున్నాను"

'దేశ సేవకు మీజీవితాల సంకితం చేయండి'

రాష్ట్రపతి రిపబ్లిక్ దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, జనవరి 25

దేశసేవకూ, విశ్వమానవ కళ్యాణానికి తమ జీవితాలను తిరిగి అంకితంచేస్తూ ప్రతిజ్ఞ తీసుకోవలసిందిగా ఈరోజు రాత్రి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రేడియోలో ప్రసంగిస్తూ భారతప్రజలను ఉద్బోధించారు.

గడించిన సంవత్సరంలో మనజాతీయ జీవనంలోని అన్ని రంగాల్లో అభివృద్ధివున్నదని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు దేశ విభజనతో అరంభమైన యుగాన్ని మనించుకొని జాతీయ ప్రవన్నాణం, జాతీయ ప్రవర జీవన యుగంలో యిక ప్రవేశించామని చెప్పవచ్చు నన్నారు.

అయనింకా యిలాఅన్నారు:

మన తూర్పదివ్యస్తుత సంచార్వప్రజాతిక చిహ్నం ఇది మన దేశంలోని సమాజ సంపదలనూ, మానవ సంపత్తిని మన ప్రజల సౌభాగ్యానికి వినియోగించి, వారి ఆర్థిక యిబ్బందులను తొలగించేందుకు చేస్తున్న మహాప్రయత్నం

మన ఆశయాల సాధనలో మనం కలసి బిళ్ళతలో పనిచేసే విధానంపై మన భవిష్యత్తంతా ఆధారపడిఉంది ఈ విలువైన మనం అందుకోవాలి భారతదేశ పేదలూ, విశ్వమానవ కళ్యాణానికి మనం రేపు తిగి మన జీవితాలను అంకితం చేస్తూ ప్రతిజ్ఞ తీసుకోవాలి అప్పుడే మన జీవితాలు ధన్యమై మన మహా యత్నం సఫలమవుతుంది

(మిగతా 4 వ పేజీలో)

గుడివాడ విద్యార్థుల సమ్మె విరమణ

డిప్యూటీ కలెక్టరు జోక్యం ఫలితంగా

గుడివాడ జనవరి 26

గత నాలుగు రోజులుగా సాగుతూన్న గుడివాడ కాలేజి విద్యార్థుల సమ్మె 24వ తేదీ పాయంత్రం గుడివాడ డిప్యూటీ కలెక్టరుగారి జోక్యం ఫలితంగా తాత్కాలికంగా విరమణ జరిగింది.

ఎట్టి మరకలు లేకుండా యూనియన్ ప్రెసిడెంటును కాలేజీలో చేర్చుకోవడం, డిటెయిన్ చేయబడిన విద్యార్థులకు తిరిగి జామినల్‌గా పరీక్షలు పెట్టి అందరిని పరీక్షకు పంపుటకు అంగీకరించడం అనే ఈ మరకలుకు ప్రిన్సిపాల్‌గారు అంగీకరించిన మీదట నిరసన వ్రతము పాటిస్తున్న విద్యార్థులు తమ వ్రతాన్ని విరమించారు

పై మరకలులో మొదటి అయిన కాలేజి అధికారులు అనుచిత జరుపకోయిన కక్షలో విద్యార్థులు వారి కోర్కెల సాధనకు సమ్మెకు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది విద్యార్థుల గాఢమైన వ్యతకల్లు తమ కోర్కెలు తీరకాయనే విశ్వాసం విద్యార్థులలో ఏర్పడ్డది.

రాయలసీమకు జస్టిస్ వాంచూ ఆగమనం

తిరుపతిలో నివేదికల సమర్పణ

తిరుపతి, జనవరి 25

నేటి మధ్యాహ్నం నెల్లూరునుంచి జస్టిస్ వాంచూ కారులో ఇక్కడికి వచ్చినప్పుడు అయనకు ఘన స్వాగతం ఇవ్వబడింది

తిరుపతి ఫోరంబాగ్ వాంచూకు మెమొరాండం ఇస్తూ తిరుపతిని ఆంధ్ర రాజధానిగా చేయాలని, మద్రాసును ఫీడ్ కమిషనర్ రాష్ట్రం చేయాలని సూచించారు చిత్తూరుజిల్లాను పూర్తిగా ఆంధ్రరాష్ట్రంలో కలపా లన్నారు తిరుపతిపౌరుల పేరిట వాంచూకు సమర్పించబడిన మెమొరాండంలో కాస్మోపాలిటన్ ఆంధ్ర రాజధాని, హైకోర్టు మద్రాసులోనే వుండాలన్నారు కాస్మోపాలిటన్ రాజధాని తిరుపతిలో ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ మెమొరాండంలోకూడా తిరుపతిని రాజధాని చేయాలని సూచించారు కార్ అసోసియేషన్ కూడాకూడా సైనిధ్యమైన మెమొరాండం సమర్పించారు

చిత్తూరు జిల్లా బోర్డుకూడ ఒక మెమొరాండం సమర్పిస్తూ, మద్రాసు ఆంధ్రులకు తమకులకు ఉమ్మడి రాజధాని కావాలని, అది సాధ్యంకాకపోతే తిరుపతిలో సెలవోల్పాలని కోరారు తిరుపతి జేవాయం సామ్యతో తిరుపతిలో విశ్వవిద్యాలయము నెలకొల్పాలన్నారుకూడా

ఆంధ్ర రాజధానిగా విజయవాడ

నెల్లూరులో వాంచూకు నివేదికలు

నెల్లూరు, జనవరి 25

జస్టిస్ వాంచూ నేటి నెల్లూరు జిల్లాకు 8 30గంటలకు కలకత్తా మెయిలులో ఇక్కడికి వచ్చి ప్రత్యేక స్టేషనులో ఘనస్వాగతం ఇవ్వబడింది "విజయవాడ రాజధాని చేయాలని" నినాదాలు ఇస్తూ కమ్యూనిస్టుపార్టీ, యువజనసంఘం ఇతర ప్రజాసంఘాల ఎర్రజెండాలతో బ్రహ్మాండమైన ప్రదర్శనం జరిపారు

వాంచూ రైలునుండి దిగగానే జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ బి స్వామిరెడ్డి కరకమ్యూనిస్టు నాయకుడు పుష్పమాలాలంకృతులను చేశారు కాంగ్రెసు కార్యకర్తలుగాని, ఇతర పార్టీల కార్యకర్తలుగాని స్టేషనుకు రాలేదు ఆర్ యస్ యస్ వారు, మరికొందరు మాత్రం కన్పించారు

పిమ్మట "మద్రాసే రాజధాని" అని చేసిన నినాదాలు "విజయవాడ" నినాదాల గర్జనలో వినబడనేలేదు ఆయన కక్ష నాలుగు రోజులుగా ఆర్ యస్ యస్ వారు ఎలాగో కనాదా రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తూ వచ్చారు ఈరోజు స్టేషన్‌లో కొద్దిగా ఘర్షణ జరిగింది.

ఈ ఉదయం వాంచూ దర్గామిట్టలో ఖాళీ ప్రదేశాలను, సి ఎ. యం హైస్కూలును, ప్రభుత్వ భవనాలను, వసతిగృహాలను చూశారు. ఈ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ పెద్ద ప్రదర్శనం ఏర్పాటు చేసింది 36 వదరపు అడుగుల విశాలాంధ్ర రంగుల పటాన్ని వారు ప్రదర్శించారు పార్లమెంటు సభ్యుడు బాబాదాసు, శాసన సభ్యులు బస్వారెడ్డి శంకరయ్య, యల్లమందా రెడ్డిగార్లు, పమిచూపు రామకోటయ్య అనంతరాయయ్యగార్లు ఈ ప్రదర్శనానికి నాయకత్వం వహించారు

భవనాల సందర్శన

ఉదయం 10 గంటల నుండి, 12 గంటలకు వరకు వాంచూకు మెమొరాండములు సమర్పించబడినవి కాంగ్రెసు, ప్రజాపరిషత్తు, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కైతు సంఘం, న్యాయవాదుల కూలీసంఘం, మైకా కార్మికులు యూనియన్, గీత పనివారిసంఘం, ఎలిమెంటరీ స్కూలు టీచర్లసంఘం, వాంచూకు మెమొరాండంలు సమర్పించారు శాసనసభ్యులు జి వి కొండయ్య, ఖండవల్లి కృష్ణారావు, కదిరియలకూడా మెమొరాండములు ఇచ్చారు బాస్ యూత్ లీగ్ తరపున శ్రీ అనంత రామయ్య మెమొరాండం అందజేశారు

బాబాదాసు, కమ్యూనిస్టు శాసన సభ్యులు వాంచూకు మెమొరాండం ఇస్తూ, గ్రామీణ ప్రజల అభిప్రాయాలను ఆయన తెలుసుకోవాలని, ఎన్నికైన శాసనసభ్యులద్వారా ఆ అభిప్రాయాలను సేకరించ వచ్చునని తెలిపారు వెంకటగిరి రాజాగారి భవనాలనుకూడా చూచి వెళ్ళారు వాంచూకు నివేదించారు పోలీసుకాల్పులలో నెల్లూరులో మరణించిన 4 గురి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కూడా కోరారు.

కలెక్టరు ఆఫీసులో ఇంటర్వ్యూలు జరిగేటప్పుడు ఆఫీసు ఆవరణలో కేలకొలదిజనం చేరారు యువజన సంఘం వారికి, ఆర్ యస్ యస్ వారికి సంఘర్షణ జరగగా, కొంతమంది యువ

(మిగతా 4 వ పేజీలో)

సబ్ మేజిస్ట్రీటు పదవుల్లో రెవిన్యూ ఉద్యోగులు

ప్రభుత్వానికి విచారణకమిటీ సిఫార్సు

మద్రాసు, జ. వరి 25

న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన స్కీము వెంటనే విస్తృత పరచాలంటే, రెవిన్యూ శాఖలోని ఉద్యోగులను సబ్ మేజిస్ట్రీట్లుగా రిక్రూట్ చేసే విషయం ఆలోచించాలని, అవసరమైనప్పుడు అలా టివారికి లీగల్ అర్హతలు లేకపోయినా పట్టించుకోరాదని విభజన స్కీము విచారణ కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొనబడింది.

ఈ విభజన స్కీము ఎంతవరకు ఉపయోగకరం అనే విషయాన్ని పరిశీలించే నిమిత్తం గత జనవరిలో ప్రభుత్వం ఒక కమిటీని నియమించి ది మద్రాసు హైకోర్టు జడ్జి శ్రీ వి రాజగోపాలన్, రెవిన్యూబోర్డు సభ్యుడు డబ్ల్యు ఆర్ యస్ సత్యనారాయణగార్లు ఈ కమిటీ సభ్యులు పబ్లిక్ శాఖ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ యస్ కాలకృష్ణయ్యర్ ఈ కమిటీ కార్యదర్శి.

వీరు ఇప్పుడు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో క్రింది విధంగా పేర్కొన్నట్లు తెలుస్తున్నది

"న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజనవల్ల ఏర్పడిన కొత్త మేజిస్ట్రీటులు ప్రభుత్వం వారియందు వుంచిన విశ్వాసాన్ని సార్థకం చేశారు రాష్ట్రంలో "శాంతి భద్రతల రక్షణ"లకు ఈ విభజనవల్ల ఏ విధంగానూ భంగం కలుగలేదు కొత్త క్రిమినల్ కోర్టులు ఏర్పడటం వలన, రెవిన్యూశాఖ ప్రతిష్టకు నష్టం రాలేదు అయితే రెవిన్యూశాఖ ఉద్యోగుల పని తగ్గనూలేదు వారికి మరికొంత పని యివ్వబడింది

సబార్డినేట్ మేజిస్ట్రీట్‌ల పని మొత్తంమీద బాగున్నది అదేవిధంగా ఫస్టు క్లాస్ మేజిస్ట్రీటుల పని "అంత బాగాలేదు" జ్యుడిషియల్ మేజిస్ట్రీటులు పని అసంతృప్తికరంగా వున్నది కొత్త మేజిస్ట్రీటులకు సలహాలు, అవసరం అవసరం మీటింగులూ, రిచిండి. పోలీసుల సహకారంతోనూ ఈ విభజన త్వరగానే పూర్తిగా జయప్రదమై తీరుతుంది

సబార్డినేట్ మేజిస్ట్రీటులు పనిచేసే కంట్రోలు, పర్యవేక్షణ అవసరం విభజనవల్ల అవ్వటికప్పుడు ఏర్పడే సమస్యల పరిష్కారానికి ఒక హైకోర్టు జడ్జి ఒక రెవిన్యూబోర్డు సభ్యుడితో కూడిన స్థాయిసంఘాన్ని నియమించాలి

పోటీపరీక్షలద్వారా సబ్ మేజిస్ట్రీటులను రిక్రూట్ చేయాలి అయితే విభజన స్కీము సమర్థవంతంగా పనిచేసే నిష్పక్షపాతం చేయాలి కే, సబ్ మేజిస్ట్రీటులు ఉద్యోగాలపై రెవిన్యూ శాఖ ఉద్యోగులు హక్కులను కూడా పరిశీలించాలి అవసరమైనచోట్ల వారికి వీరలో అర్హతలు లేకపోయినా తీసుకోవచ్చు

సంవత్సరానికి 750 కేసులకంటే తక్కువవుండే చెంచి కోర్టులను ఎత్తివేయాలి గౌరవ మేజిస్ట్రీటులుకోర్టులు వుండడమూ, ఎత్తివేయడమూ అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించాలి"

ఈ రిపోర్టును ప్రభుత్వం ఆయా శాఖల అధిపతులకు, హైకోర్టు జడ్జీలకు అందజేసింది. ప్రభుత్వం ఈ రిపోర్టును పరిశీలించి అవసరమైన చర్యలను తీసుకుంటుంది

మరొక సోవియట్ ప్రముఖుని హత్య

లండన్, జనవరి 25

మాస్కోలో ఇటీవల బహుకటడిన సామ్రాజ్య జాతి గూఢచారులయిన డాక్టరు హితకులు జదనోవ్, షెర్బకోవ్‌లనే గాకుండా, జాతీయ మరియెవ్‌ని కూడా పొట్టలెట్టుకున్నారన్న విషయం ఇప్పుడు వెల్లడి అయిందని ప్రవ్దా ప్రకటించింది ఈ ప్రకటనను మాస్కో రేడియో ప్రసారం చేసింది.

కైబరుకనుమ, ఆఫ్ఘన్ సరిహద్దుల తనిఖీ

పాకిస్తాన్‌లో అడ్మిరల్ రైట్ సంచార కార్యక్రమం

కరాచీ, జనవరి 25

అమెరికన్ నౌకాధిపతి రైట్ కరాచీ వచ్చినప్పుడు, కైబరు కనుమ ప్రాంతాన్ని తదితర సైనిక స్థావరాలను పరీక్షిస్తాడు ఆఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ సరిహద్దులను సైతం తనిఖీ చేస్తాడు

అడ్మిరల్ రైట్ సోమవారం సాయంత్రం కరాచీ చేరుకుంటాడు మంగళవారం అంతా కరాచీలోనే గడిపి, బుధవారంనాడు పెషావర్ వెళ్ళుకున్నాడు అక్కడి స్థానిక పాకిస్తాన్ సేనాధిపతితో కలిసి కైబరుకనుమను చూస్తాడు మరునాడు రావల్పిండిలోని పాకిస్తాన్, సైనిక కేంద్ర కార్యాలయాలను చూస్తాడు శుక్రవారం తిరిగి కరాచీవచ్చి మరునాడు విమానంలో ఢిల్లీకి వెళ్ళుతాడు

పాకిస్తాన్‌లో తమకు ఘనవారం మరి సేంతవరకు పాకిస్తాన్ రక్షణకార్యదర్శి కిరందర్ మిర్జా అయనకి దగ్గుంటాడు అడ్మిరల్ రైట్ అతిముఖ్యమైన పాకిస్తాన్ సైనికాధికారులతో అతిముఖ్యమైన సైనికవర్గాల జరుపుతాడు

పాకిస్తాన్‌కు అమెరికన్ సేనానులు రావటం ఇది కొత్తకాదు తరచుగా వస్తూనే ఉన్నారు. గత సంవత్సరం ప్రారంభంలో ప్రస్తుతం పసిఫిక్ రంగంలో అమెరికన్ సేనానియైన అడ్మిరల్ రాడ్‌ఫర్డు వచ్చివెళ్ళారు ఆకస్మాత్తుగా అకాలోజన్‌బర్గ్ అనే మరొక అమెరికా సైనికాధికారి వచ్చింది వీరందరూ కైబరుకనుమను, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దును చూడిచ్చారు

ఈ విధంగా విదేశీయులకు, పాకిస్తాన్ రక్షణస్థావరాలకు విప్పుల విడిగా చూపి చటం దేశద్రవకు పట్టుకుని గత పాకిస్తాన్ పార్లమెంటు సమావేశంలో ఒక సభ్యుడు తీర్మానంకూడా ప్రవేశపెట్టాడు కాని సభాధ్యక్షుడు ఆ తీర్మానాన్ని త్రోసివేశాడు

నగారా తొలి సంచిక వెలువడింది

1 చావలేదు, చావలేదు ఆంధ్రుల మహోజ్వల చరిత్ర
2 ఆంధ్రప్రజలు కలలుగన్న విశ్వకళాపరిషత్తు
3 మలయా నాటిక
4 తెలుసుకోదగిన విషయాలు — ఇంకా ఎన్నో

విడి ప్రతి రు 0-8-0 లు

సంవత్సర చందా 9-0-0 6 మాసాలకు 4-8-0

డిపాజిట్లు కిట్టగల ఏజంట్లు కావలెను

నగారా
బ్రాడీపేట గుంటూరు

భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము

విశాలాంధ్ర

27-1-53 మంగళవారం

రాష్ట్రపతి ప్రసంగం

భారత రిపబ్లిక్ మహాదవ వార్షికోత్సవసందర్భంలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేసిన ప్రసంగమంతా రా మింతవరకు సాధించిన "ఘన విజయాల" జాబితాతో నిండివుంది

కాంగ్రెసు నాయకులు ప్రతిరోజూ ఊపిరి సలపకుండా తమ "ఘనత"నుగురించి వల్లించుకొనే స్తోత్రపాఠాల సారాంశమే యీ ప్రసంగం

స్వదేశ సంస్థానాలను రద్దు చేయడం ద్వారా రాజకీయ ఐక్యత సిద్ధించిందట ప్రజలందరికీ సమాన హక్కులు ప్రసాదించే రాజ్యాంగ చట్టం తయారయిందట మొట్ట మొదటిసారిగా జరిగిన వయోజన ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ అభ్యర్థుల్ని ఎన్నుకున్నారట జమీందారీలను రద్దుచేయడం ద్వారా బ్రహ్మాండమైన "వ్యవసాయ విప్లవం" జరిగిందట రవాణా మార్గాలలో అభివృద్ధి పారిశ్రామిక వస్తూత్పత్తిలో పెంపుదల, కంట్రోళ్ళు రద్దు శాంతిభద్రతలకు సహాయం, పంచవర్ష ప్రణాళిక, ప్రపంచ శాంతికి కృషి – ఒక్కటేమిటి అన్నిరంగాలలోనూ "అత్యద్భుతమైన విజయాలు" లభించినట్లు రాష్ట్రపతి తెలియజేశారు

ఈ మూడేండ్ల కాంగ్రెసు పాలనలో కరువువల్ల మరణించిన వారి ప్రసక్తిగాని, సంస్థానాధీశులకూ జమీందార్లకూ చెల్లింపబడిన భరణాల విషయంగాని, భూమిలేని రైతాంగం అనుభవించే బాధల విషయంగాని, ప్రజా సామాన్యం మీద విధింపబడిన కొత్త పన్నుల సంగతిగాని రాష్ట్రపతి ఉపన్యాసంలో ఎక్కడా లేదు

మనదేశం బ్రిటిష్ కామన్వెల్తులో చేరడంవల్ల కలిగిన లాభా లేమిటో, చిత్తరంజన్ రైల్వే ఇంజన్ల కర్మాగారంలో బ్రిటిష్ "నిపుణుల" అజమాయిషీ క్రింద జరిగే మాయనాటకం, గూర్ఖా రిక్రూట్‌మెంటు విషయంలో బ్రిటిషు ప్రభుత్వానికి కల్పించబడిన సదుపాయాలు, అనేక పరిశ్రమల్లో బ్రిటిష్ యాజమాన్యం వల్ల మన పారిశ్రామికాభివృద్ధికి కలిగే ఆటంకాలు–మొదలైన విషయాలు కూడా రాష్ట్రపతి ప్రసంగంలో మచ్చుకైనా కనబడవు

అంతర్జాతీయంగా మన దేశం "ఏ కూటమితోనూ సైనిక పిడంబడికలు చేసుకోకుండా దూరంగా ఉంది" అన్నారు రాజేంద్రప్రసాద్ ప్రపంచంలో శాంతి సాధనకు తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.

కాని లండన్ కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఇండియా పాల్గొననలసిన అవసరమేమి వచ్చింది? మన సైనిక వైమానిక, నౌకా నిపుణులు బ్రిటిష్ నిపుణులతో కలిసి రహస్య చర్చలు జరుపడానికి కారణమేమిటి? కొరియాలో శాంతిసాధనకు సోవియటు యూనియన్ ప్రతిపాదించిన నాన్‌రాక్ లేదా? తీర్మానాన్ని వ్యతిరేకించి, అమెరికా వారి కనుకూలమైన తీర్మానాన్ని ప్రతిపాదించడంలో అంతర్యమేమిటి? అమెరికా నుంచి మన రేవుల తనిఖీకి వస్తూన్న వైస్ ఎడ్మిరల్ రైట్ మీద ఆంక్ష విధించకపోవడానికి కారణమేమిటి? పాకిస్తాన్‌ను మధ్యప్రాచ్య కూటమిలో చేర్చుకున్న సామ్రాజ్యవాదులు మనరిపబ్లిక్ రక్షణకు మహాప్రమాదం తెచ్చిపెడుతూంటే భారత ప్రభుత్వం ఎట్టి చర్యతీసుకొన బోతూంది? మొదలైన ప్రశ్నలకు యీ ప్రసంగంలో జవాబులేదు

ఆంధ్రరాష్ట్రంలో బాటుయితర భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనను గూర్చికూడా రాజేంద్రప్రసాద్ మౌనగానోము పట్టాడు

అందుచేత రాష్ట్రపతి ప్రసంగం భారతప్రజానీకాన్ని ఏ విధంగానూ ఉత్తేజపరచకపోగా, ప్రజలకు తిండి–బట్ట–మని ప్రసాదించగల మరోరిపబ్లిక్ కోసం, బ్రిటిష్ కామన్వెల్తుతో సంబంధాలు తెంచుకొని నిజమైన స్వతంత్ర దేశంగా ఉండే నూతన ప్రజాస్వామ్య రిపబ్లిక్ కోసం కృషి చేయవలసిన అవసరాన్ని మాత్రం గుర్తింప జేస్తోంది

ఆంధ్రరాష్ట్రం- రాజాజీ

శ్రీమాన్ రాజగోపాలాచార్యులుగారు స్వతహాగా భాషారాష్ట్రాలకు బద్ధవిరోధి అందులోనూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ఆయనకు సుతరాం యిష్టంలేదు

వస్తుతః యిష్టమున్నా, లేకపోయినా రాష్ట్ర విభజనకై మన ఆంధ్రప్రజలు సాగించిన మహోద్యమం వల్లనైతేనేమి శాసనసభల్లోని మీ ఆంధ్రప్రతినిధుల ప్రతిఘటనవల్లనైతేనేమి, పరస్పర అనుమానాలూ, విద్వేషాలూ అధికమై కలిసి కాపురం చేయుటకు యిక కుదరదనుకోడంవల్ల నైతేనేమి – ఇప్పుడు మాత్రం ఆయన ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వేగిర పడుతున్నారనడం నిస్సందేహం

అందుకనే మొన్న విల్లివాకం సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర విభజన మాకు నాలుగు, నెలల్లోనే జరుగుతుందనీ, ఆంధ్ర జిల్లాలకు బడ్జెటు ప్రత్యేకించబడుతోందనీ ఆయన వెల్లడించారు

కలిసి కాపురం చేయడం కష్టమైనప్పుడు, ఆస్తుల పంపిణీలో కాస్తో – కూస్తో ఆలస్యమైనా కుండలు వేరుగా పెట్టుకున్నట్టు, బడ్జెటును ప్రత్యేకించడం చాలా మంచిపని

అంతవరకు బాగానే ఉంది గాని, అదేప్రసంగంలో "ఆంధ్రులకు వదిజిల్లాలే ఉన్నా"యంటూ ఆయన అన్నమాట మాత్రం అనుమానాల్ని రేకెత్తిస్తోంది

ద్వంద్వార్థాలు, మూడార్థాలు గల పదాల్ని ఆచి, తూచి ప్రయోగించడంలో ఆరితేరిన రాజగోపాలాచారిగారు అలా అనడంలో ఏదో కుంభకోణం ఉందని అనుమానం వేయడం సహజం

మద్రాసు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన జె వి పి రిపోర్టులో 11 జిల్లాల 3 తాలూకాలను నిర్వివాద ప్రాంతాలని నిర్వచించగా రాజగోపాలాచారిగారు వదిజిల్లాలే వనడంలో గల చిదంబర రహస్యమేమిటి?

జె వి పి రిపోర్టును రాజగోపాలాచారిగారు అంగీకరిస్తు అంగీకరిస్తే ఆంధ్ర జిల్లాలు వదేనన్న మాట ఎందుకు రావాలి?

ఈ విషయాలపై రాజాజీ విస్పష్టమైన ప్రకటన చేయడం మంచిది లేకపోతే ఇప్పటికే ప్రాంతీయ దురభిమానాలకో చెలరేగుతున్న సాలూ–మాలా లేని పేచీలకు ఆయన కూడా దోహదమిచ్చిన వారౌతారని మా హెచ్చరిక

రైతాంగసేవలో రాటుతేలిన ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం

విరాళాలకై సంఘ నాయకుల అభ్యర్థన

విజయవాడ, జనవరి 28

17 సంవత్సరాలు రైతాంగ సేవలో రాటుతేలి తెలుగు రైతుల హక్కులకై పోరాడే ఆంధ్రరాష్ట్ర రైతు సంఘానికి విరాళాలిచ్చి సహాయ పడవలసిందని రాష్ట్ర సంఘ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ కడియాల గోపాలరావు (అధ్యక్షులు) శ్రీ పైడి తిక్కయ్యరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ పైడి కృష్ణారావు ప్రధాన కార్యదర్శి, శ్రీ ఉద్దరాజు రామం (కోశాధికారి), శ్రీ ఎం. సదాశివన్ శ్రీ కె గోవిందరావు (సహాయ కార్యదర్శులు) దినుక సంయుక్త ప్రకటన చేస్తున్నారు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి బాదాబు 20 సంవత్సరాల ఉజ్వలచరిత్ర ఉన్నది 12 జిల్లాలలో గ్రామగ్రామాన శాఖోపశాఖలతో లక్షల సభ్యత్వంతోను, సానుభూతిపరులతోను, అభివృద్ధిచెందుతోంది రైతుల నిత్యజీవిత సమస్యలు మొదలుకొని ఆంధ్రజాతి సమస్యల్లో అన్ని ప్రధానసమస్యల పరిష్కారానికి రైతులకు ఒక స్పష్టమైనమార్గాన్ని చూపించి జాతీయ కర్తవ్యం నిర్వహిస్తోంది రాష్ట్ర రైతుసంఘం సామ్రాజ్యవాదుల జమీందారులను, కాంగ్రెసు ప్రభుత్వం దోపిడీ దౌర్జన్యాలకు వీరోచితంగా ఎదుర్కొని ఎన్నో ఘనవిజయాలు సాధించింది రైతుల న్యాయమైన హక్కులకోసం జరిగిన పోరాటాలలో చివరకు నిలబడి పోలీసులగిన అమర వీరులు అనుమర్రు పూడి సీతారామారావు చింతం సత్యనారాయణదాసు మొదలైన రైతునాయకులు, రైతుబాధలు రైతాంగానికి భర్వదా అదర్శాన్ని చూపిస్తున్నారు

కాలినడకను దీర్ఘరైతుయాత్ర

1937 లోనే శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ, చలసాని బాబుదేవరావు గార్ల నాయకత్వాన ఇచ్ఛాపురంనుండి మదరాసు వరకు రైతుసంఘం కాలినడక తీర్థయాత్ర సాగించి జమీందారీ, ఈనాం దారీ విధానాలు రద్దు కావాలనీ, రైతులకే భూమిమీద హక్కు అనే నినాదాలతో మొదటి సారిగా రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన సాగించారు. 1944 లో విశాఖ, రాయలసీమలో వచ్చిన తీవ్ర క్షామాన్నుంచి ప్రజలను కాపాడడానికి ధన ధాన్య వస్తు సేకరణ పెద్దయెత్తున దేశంలోనే గా మం అధికారోద్యోగి కార్యక్రమమంతట, అ శూర సమస్యల పరిష్కారానికి రైతులను ఉత్తేజపరచ గలిగాము మైసూరు యిర్రిగేషన్లు, నీటి పారుదల సమస్యలను ఎలా పరిష్కరించాలో ఒక స్పష్టమైన కార్యక్రమం యివ్వడం, అమలుజరపడం జరిగింది.

రైతు - కూలీ ఐక్యతకై కృషి

ఆంధ్రలో రాష్ట్ర వ్యాపితంగా జమీందారులకు ఈనాం దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలను నడుపుటలో ప్రధాన పాత్రను నిర్వహించింది భూస్వాములు రైతులకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలను రెచ్చగొట్టే ఎత్తుగడలను భగ్నంచేసి రైతు కూలీ ఐక్యతకు బలమయిన పునాది నిర్మించింది బెంగాలులో ప్రజలకు తీవ్రమైన క్షామానికి బలియైనపుడు మన రాష్ట్ర రైతు సంఘం వివిధ రూపాలతో వారికి సాయపడి బెంగాల్ ప్రజలకు మన రైతులకు మధ్య సౌహార్ద భావాన్ని నెలకొల్పి మానవ సాంప్రదాయాలకు నిర్మించింది. అఖిల భారత రైతు మహాసభను మన ఆంధ్రదేశానికి ఆహ్వానించి జయప్రదంగా నిర్వహించారు.

స్వాతంత్ర్యోద్యమానికి ఆంధ్ర రైతుల అండ

బ్రిటిషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాలకు, యుద్ధకర అభ్యుదయ ప్రజా ఉద్యమాలకూ ప్రతి దశలోను రాష్ట్ర రైతు సంఘం చేదోడు వాదోడుగా వుంటూ వచ్చింది కాంగ్రెసు మంత్రివర్గాలు జమీందారులతో, దొంగ వ్యాపారస్తులతో కుట్రలు పన్ని సాగించిన ఫాసిస్టు నిర్బంధవిధానాన్ని ప్రతిఘటిస్తూ, రైతులను సంఘటితపర్చింది ఆంధ్రలో రైతాంగం గత ఎన్నికలలో కాంగ్రెసుకు, రైతుసంఘ విచ్ఛిన్నకర బుద్ధి చెప్పి అధికభాగం రైతు శ్రేయోభిలాషులనే ఎన్నుకున్నారు

రాష్ట్ర సాధనకై ఆందోళన

ఆంధ్రరాష్ట్ర సాధనకై జరుగుతున్న ఆందోళనలో ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం ఆదర్శ కృషిగా నిలిచింది గత మూడు సంవత్సరాలుగుండి రాయలసీమను ఆవరించిన ఘోర క్షామాన్ని తోలగించడానికి పెద్దయెత్తున ఆందోళన, నిర్మాణ కార్యక్రమం సాగించింది

రాయలసీమకు సహాయం

రాయలసీమ ప్రజల సమస్యను యావత్ భారతదేశ ప్రజల దృష్టికి తెచ్చి ప్రభుత్వ వివిధ రాజకీయ పక్షాలకర్తవ్యాలను గుర్తింప జేయడమేగాక ప్రపంచ ప్రజల దృష్టికి కూడా తెచ్చి, అంతర్జాతీయ సమస్యగా దేశంగలిగాము చైనా, రష్యా ప్రజానీకం పెద్దయెత్తున రాయలసీమ ప్రజానీకానికి సహాయ పడటం జరిగింది ఆంధ్రదేశంలోని అన్ని పార్టీల వర్గాలలో మాడిన విద్య క్షామ నివారణ కమిటీని ఏర్పర్చడానికి ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం కృషిచేసింది మిగతా జిల్లాలనుండి ధన ధాన్య రూపంలో విరాళాలను వివిధగా వసూలుచేసి రాయలసీమకు అందించడం అనుకూలించింది

నందికొండ ప్రాజెక్టు

ఈసంవత్సర కాలంలో మన రైతు సంఘం రూపొందించిన ఘనవిజయాలలో ప్రాజెక్టుల సమస్య అతిప్రధానమైనది కృష్ణా నదీజలాలను ఆంధ్ర ప్రజలకు సక్రమంగా అందచేయకుండా దక్షిణానికి తరలించుకుపోవడానికి మద్రాసు ప్రభుత్వం కృష్ణా పెన్నా ప్రాజెక్టును తలపెట్టింది దీనివలన ఆంధ్రప్రజలకు శాశ్వతంగా తీరనిహాని కలుగుతుంది యీ ప్రమాదాన్ని తప్పించడానికి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం నందికొండ సిద్ధేశ్వరం, నందికోట, పులిచింతల కట్టి నట్టయితే కృష్ణానదీ జలాలు సద్వినియోగ మవుతాయని హెచ్చరిక చేసింది మొత్తం ఆంధ్రులంతా ఏకంగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చింది ఆంధ్ర జాతిఅంతా మేల్కొని కృష్ణా పెన్నా రుణ ఎదిరించి పోరాడి, ఆంధ్రుల అభివృద్ధికి అనుకూలంగా ఖోస్లాకమిటీ రిపోర్టును ప్రకటింప చేసుకలిగారు

వ్యవసాయ సమస్యలలో సహాయం

గ్రామాధికారుల జీతాలు, పై అధికారుల లంచగొండి విధానం, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రైతుసంఘాల నిరంతరం కృషి చేస్తున్నవి నీటి పారుదల, తూములు సమస్య మురుగునీటి సమస్య, రైతులకు వ్యవసాయానికి కావలసిన పనిముట్లు, ఎరువులు, మొదలగు అవసరాలకు రైతాంగం రైతుసంఘాల వైపు చూడడం మామూలైనది. అటవీసమస్య చెరువు సమస్యలలో ఆదర్శ కృషి జరిగిందని చెప్పాలి

దున్నేవానికి భూమి

కాని రైతాంగము పెదుర్కొన్న ప్రధానసమస్య భూ సమస్య దీనికి పరిష్కారం కాలేదు "దున్నేవానికే భూమిపై హక్కు" అనే నినాదం ఆచరణలోకి రావలసివుంది భారతదేశంలో భూ సమస్య పరిష్కారము కానిదే ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాదు అనగా ఆహారసమస్య నిరుద్యోగసమస్య, పరిశ్రమల అభివృద్ధి ప్రజల జీవిత స్థాయి మొదలగు సమస్యలు పరిష్కారం కావు

కేవల పరిశ్రమలన్నీ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల క్రిందనే వున్నాయి కాబట్టి నవ్యాంధ్రరాష్ట్రనిర్మాణం, పరిపాలనా నిర్వహణ రైతాంగానికి అనుకూలంగా రూపొందించడానికి ఎంతో కృషి సల్పాలి యీ కార్యక్రమాలన్నీ రైతులంతా తమ తమ రైతుసంఘాలలో మేరా ఆర్థికంగా బలపరచినవారే జయప్రదముగా కొనసాగించడానికి అవకాశం కలుగుతుంది.

ఆర్థిక సహాయం అవసరం

ప్రధానంగా యీనాడు రాష్ట్ర రైతుసంఘాన్ని ఎదుర్కొన్న సమస్య ఆర్థిక సమస్య, రైతాంగములో ఎంతో ప్రచారము, ఆందోళన సాగించాలంటే ఆర్థిక సహాయముండాలిగదా రైతాంగ సమస్యలై, కరపత్రాలు, పుస్తకాలు, అధికారుల నిర్వహణ, ఆదర్శమైన కార్యకార్యకర్తల పోషణకు ఎంతో ధనం అవసరమని జేసే చెప్పవలసరమలేదు

కాబట్టి రైతులు, రైతు శ్రేయోభిలాషులు సంపూర్ణ సహకారం ఉన్నవారే, రైతు సంఘాలు తమపైనున్న భాధ్యతలను నిర్వహించగలుగుతాయి అందువల్ల ఆంధ్ర దేశములోనున్న ఉదార రైతు మహాజనులకు, రైతుఉద్యమ శ్రేయోభిలాషులకు వినమ్రత వహించి ఆర్థిక సహాయం సరాసరి మా అధికారులకుగాని లేక కార్యకర్తల ద్వారాగాని పంపమని విజ్ఞప్తి చేస్తున్నాము"

గత సంవత్సరం నుండి రాష్ట్రరైతు సంఘం ఆంధ్ర రైతాంగం యొక్క ఆర్థిక, రాజకీయ సాంఘిక అభివృద్ధికి ఆదర్శవంతంగా కృషి చేసినట్లు గతచరిత్ర ఋజువు చేసింది అందుచేత ఈ సంస్థను మీ సంస్థగా భావించి, మా పిలుపును అందుకుంటారని ఆశిస్తాం

రైతుసంఘ కార్యకర్తలు గ్రామగ్రామానికి వెళ్ళి ధన, ధాన్య వస్తు రూపాలలో విరాళాలు సేకరించి మా కనుకూలం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం

మీ విరాళాలను యీ దినుక అడ్రసుకు పంపప్రార్థన

[కె వి కృష్ణారావు, ప్రధానకార్యదర్శి, రాష్ట్ర రైతుసంఘం

విజయవాడ, 2]

మధ్యఆఫ్రికన్ ఫెడరేషన్ నిర్మాణానికి బ్రిటిషు సామ్రాజ్యవాదుల కుట్ర

బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ తీవ్ర ఖండన

లండన్, జనవరి 26

ఆఫ్రికన్ ప్రజల జాతీయ వాంఛలను తిరస్కరించి, మధ్య ఆఫ్రికన్ ఫెడరేషను నిర్మాణానికై బ్రిటిషు సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలను బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది

న్యాసాలాండు, ఉత్తర, దక్షిణ రొడేషియా అను మూడు దేశాలను కలిపి ఒక ఫెడరేషనుగా ఏర్పరచవలెనని బ్రిటిషు ప్రభుత్వాన్నడుగుతోంది తదర్యనను, ఆఫ్రికన్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఈ విషయమై ఈ మధ్య లండన్‌లో సమావేశం జరిగిన విషయం పాఠకులకు విదితమే

బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ రాజకీయ కమిటీ విడుదల చేసిన ప్రకటనలో ఇలా ఉంది

"ఫెడరేషను నిర్మాణానికి వ్యతిరేకంగా ఆఫ్రికను నాయకులు చేస్తున్న ఆందోళనను మా పార్టీ పూర్తిగా బలపరుస్తున్నది ఆఫ్రికను ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం పొందాలి తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోగల హక్కు సంపాదించాలి అప్పుడుమాత్రమే తమంతట తాము స్వచ్ఛందంగా పరస్పర సంబంధాల నిర్ణయించుకుంటారు పరాయి సామ్రాజ్యవాదుల బలవంతంగా ఫెడరేషను స్థాపించటానికి ప్రయత్నించటం కేవలం దారుణం"అని ఆ ప్రకటన నిరసించింది

జపాను ప్రజలను బుజ్జగించేందుకు యోషిదా ప్రయత్నం

టోకియో, జనవరి 26

జపాను లిబరల్ పార్టీ కన్వెన్షన్ ఈ నెల జరిగింది ఇది ప్రస్తుత ప్రధాన మంత్రి యోషిదాపార్టీ ఈ పార్టీ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ, జపానులో నేడు పునరాయుధ ధారణకన్నా ఆర్థిక పునర్నిర్మాణానికే ప్రధాన్యత ఇవ్వాలని యోషిదా అన్నాడు తన పార్టీ సభ్యులందరినీ ఐకమత్యం కోసమూ, రాజకీయ సుస్థిరతకోసం కృషి చేయమన్నాడు అమెరికా ఆక్రమణ అధికారులకు అనులంజరిపిన చర్యల్లో ఆశిద్దాం

నూతనాంధ్రరాష్ట్రంలో ప్రభుత్వోద్యోగాల విషయంలో ఆంధ్రులకు మొదటిప్రాధాన్యత యివ్వాలని మనం కోరతాం యిది సంకుచితమైన దేమీ గాదు కొంతమంది సోదరులు మనం ముందు భారతీయులం, తర్వాతనే ఆంధ్రులం అంటున్నారు మనం అసలు ముందు మానవులం, తర్వాత భారతీయులం, ఆ తర్వాతనే ఆంధ్రులం అని అనేను అంటున్నాను! అందేత స్వల్ప సాధనలతో మన కోర్కెలు నీళ్ళుకార్చ డితే మనం సహించమని చాటి చెప్పాలి" అని శ్రీ రామశాస్త్రిగారు ఘర్జించారు

తీర్మానాలు

అనంతరం జరిగిన చర్చ ప్రసంగించిన స్వాగత మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి

1. ఆంధ్ర రాష్ట్రపాథమిక ఆత్మార్పణం గావించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారికి మహాసభ జోహారులర్పించింది ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి నిర్ణయించిన ప్రధాని నెహ్రూ ప్రకటనకు మహాసభ తన హర్షాన్ని ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వ తీరాల స్కేళ్ళను అమలు జరపాలని కోరుతూ చేసిన తీర్మానంలో ఈ క్రింది కోర్కెలు పొందుపరచ బడ్డాయి

1 రాష్ట్రోద్యోగులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా దీరాలుండాలి. యస్ జి ఓ కనీస వేతనం రు 100 అంటేలా తీరాల స్కేళ్ళు నమరించాలి అది ప్రస్తుతం సాధ్యంగానిచో, యస్ జి వోకు మూడునెలల నోటీసు ఉగానికి ప్రభుత్వము ముజారుచేయాలి

2 కరువుభత్యం పెంచి అందులో ఒకభాగం ప్రాథమికవేతనంతో మిళితం చేయాలి

3 ఇంటిఅద్దె అలవెన్సు అధికం చేయాలి

4. 1948 యం. యల్ ఘోల్సును రద్దుచేయాలి లేదా ప్రభుత్వోద్యోగులందరికీ వర్తింపేలా సవరించాలి.

(5) ప్రొబేషన్ కాలం ఒక సంవత్సరానికి తగ్గించాలి

(6) 'పర్సనల్ ఫైల్స్ (ప్రవర్తనను గురించి)ను రద్దుచేయాలి లేదా ఉచిత రీతిని సవరించాలి

(7) యస్ జి ఓ ల బిడ్డలకు కాలేజీ వరకు విద్యా సౌకర్యాలు, యండ్ల వద్దనే వైద్య సౌకర్యం అభింప చేయాలి

వివిధ ప్రభుత్వశాఖలు, మొదలయిన వాటిలో యస్ జి ఓ లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి కూడా తీర్మానించారు

కార్యవర్గం

నూతన సంవత్సరానికి యీ క్రింది వారితో కేంద్ర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ కె రామశాస్త్రి బి ఏ బి యిడి, ఎస్ సి యేట్ అధ్యక్షులు శ్రీ జె బి రాజారావు బి ఏ, ఉపాధ్యక్షులు శ్రీ యస్ యస్ బి సూర్యప్రకాశరావు, బి ఏ బి యల్, కార్యదర్శి శ్రీ యం రాము, కోశాధికారి శ్రీ యస్ బాలకృష్ణమూర్తి మరి 7 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

లేఖలు

గుణుపూరులో కమ్యూనిస్టు పార్టీపై దుష్ప్రచారం

ఆర్యా,

ఒరిస్సా గణతంత్ర పరిషత్తుకు చెందిన శాసనసభ్యుని (ట్రిబ్యూన్ ఇతని ఎలక్షన్ చెల్లనేరదని ప్రకటించింది) లో బాటు, గుడియబండ గ్రామస్థులు కొందరు పైన, జనవరి 18 న తేదీన ఒక వ్యాపారుండి బలవంతంగా ధాన్యం తీసుకొని పోయారనే నేరం ఆరోపిస్తూ, గుణుపూరు పోలీసులు కేసు [illegible] చారు

కమ్యూనిస్టు నాయకులు నిత్యానంద పోండా, హరిశ్చంద్ర జక్షిపాత్రో, జగన్నాథ మిశ్రా (యం యల్ ఏ) కార్లు ఈ సంఘటనను ప్రోత్సాహించారంటూ కొందరు తప్పుడు ప్రచారం సాగిస్తున్నారు పైన పేర్కొన్న కమ్యూనిస్టులు ఈ సంఘటనను ఎత్తిచూపారని ప్రోత్సహించలేదని, ఇది జరుగుతున్న సమయం వారెవ్వరూ గుడియబండలో లేరని స్పష్టంచేస్తున్నాను రానున్న గుణుపూరు ఉపఎన్నికలలో ప్రజల అభిప్రాయం నిర్ణయించడానికై పైన పేర్కొన్న ముగ్గురూ జనవరి 14 న తేదీన గుడియబండలో రెండుగంటలకాలం మాత్రమే గడిపారని తెలియజేస్తున్నాను

రానున్న ఉపఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొందరు స్వార్థపరులు తమ పోని అభాండాలు వేస్తూ కమ్యూనిస్టు పార్టీని కించపరచడానికై చేస్తున్న కుటిల ప్రయత్నమే ఇది కనుక ఇటువంటి దుష్ప్రచారాన్ని నమ్మకపోవడం ప్రజానీకానికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

నిత్యానంద పోండా,
కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజర్
(కోరాపుట్టు జిల్లా)
గుణుపూరు, జనవరి 22

దురాగతాలను ప్రభుత్వం అరికడుతుందా?

ఆర్యా,

నేనూ నా స్నేహితులు కలసి పెంపెట్లు పట్టుకొని మా గ్రామం సమీపాన టీలరుతద్దక వెళ్ళాము. సరుకు టీలను మాత్ర రాలనిన బస్తాలకు సగానికి పైగా చింపేసి, తరిగివేసి యిస్తూవుంటే యిదేమిటి? అని మేము అడిగాము బ్లాకులోకొంటే మంచివి ఏర్పాటు యిస్తాము, పెట్టుబడిపైని మా యిష్టము వచ్చినవి యిస్తాము నీకు యిష్టముంటే తీసుకోవచ్చు లేకపోతే మానివేయి, అని ఆ టీలరు అన్నాడు. మాకు బస్తాలు అవసరంలేదంటే, గొడవపడు దిక్కుమాలిన మనకు తీసుకోవడంకాదు యిష్టంలేకపోతే పొరబడండి అని నిక్కచ్చిగా చెప్పాము డబ్బు వృధాగా పోతుందని బస్తాలు దిక్కుమాలిన తీసుకున్నాము ఇటువంటి దురాగతాలను అరికట్టడానికి మన ప్రభుత్వానికి యింత పరమ పాపసంకలేదా?

సుబుద్ధి భీమారావు
గుణుపురం, జనవరి 20

ధనార్జనలో వైద్య, న్యాయ వాద వృత్తులకు సామ్యం

మద్రాసు దేశీయ వైద్యకళాశాల తెలుగు సమితి రజతోత్సవాల్లో న్యాయమూర్తి ప్రసంగం

మద్రాసు, జనవరి 24

ఈరోజు సాయంత్రం శ్రీ రేపాల ప్రసాద్ రాయ్‌చౌదరిగారికి చిత్రప్రదర్శనానంతరం సమితి వుత్సవాలు న్యాయమూర్తి సత్యనారాయణగారి అధ్యక్షతన ప్రారంభమయినవి

మల్లిఖార్జునరావుగారు సభాధిపులకు స్వాగతమిచ్చారు

న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణమూర్తిగారు వుపన్యసిస్తూ, వైద్య వృత్తి, న్యాయవాద వృత్తికి ఒకే ఒక సంబంధమున్నదని అనేకమంటే ఈ రెండు వృత్తులవారు యితరుల కష్టాల మీద తమ జీవనాధారాన్ని సంపాదించుకుంటారని అన్నారు

వైద్యులు మానవసేవే ఆదర్శంగా వుండవలసినది. మానవ సేవకంటే ఉత్తమోత్తమైనది వుండదని అయితే ధనార్జనలోకూడా న్యాయంగా వుండాలని వక్కాణించారు

మన ఆయుర్వేద శాస్త్రంలో కూడా అమూల్యమయిన వుంటులున్నాయని, కాని వాటికి ఇంకా శాస్త్రీయమైన ప్రచారం లభించలేదని, దేవ్పాలు విద్యార్థులు అట్టడుగునుపడి బయటకు రాని పద్ధతులను కాలేజీనుంచి నేర్చిన తమ జ్ఞాన పరిశోధన జరపాలని అన్నారు.

తరువాత శ్రీ మాధవపెద్ది సత్యనారాయణగారి సంగీతకచేరి, సమితిసభ్యుల వినోదాలతో సభ ముగిసింది

మహారాష్ట్రంలో క్షామ నివారణ

సహాయ పడవలసిందిగా స్త్రీలకు దుర్గాబాయి ఉద్బోధ

బొంబాయి, జనవరి 24

మహారాష్ట్రంలో క్షామ పీడిత ప్రాంతాలకు నిల్చి కరవుతో బాధపడుతున్న ప్రజలకు సహాయపడవలసిందిగా తమకు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మహిళా నివారణసమితి, మరి 25 యితర మహిళా సంస్థల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు

అలా నిల్చి పనిచేయలేని స్థితిలో వున్న స్త్రీలు ధనం, కనీస అత్యావసరపదార్థులను పంపిణీ చేయడం ద్వారా సహాయపడవలసిందిగా శ్రీమతి దుర్గాబాయి కోరారు.

మహారాష్ట్రలో కరవు నివారణ కార్యక్రమాన్ని ప్రధాని శ్రీమతి శ్రీమతి దుర్గాబాయికి అప్పజెప్పారు. అమె త్వరలోనే కరవు ప్రాంతాలకు పయనమౌతారు

కొరత ప్రాంతాల్లో యితరుల పర్యటన చేసి వచ్చిన అధికారుల రిపోర్టులను ఇండియా ప్రభుత్వం పరిశీలించుతున్నదని అమె తెలియజేశారు. అనధికార సంస్థల సహాయం లేక ఒక్క ప్రభుత్వమే అంతా చేయలేదని అమె తెలిపారు.

భారత స్త్రీలను వైశాఖ స్త్రీలతో పోల్చుతూ శ్రీమతి దుర్గాబాయి వైశాఖ స్త్రీల శ్రేయస్సుకి శ్రద్ధ చెప్పి తమ దేశం కోసం ఎంతటి పనికైనా సిద్ధపడతారని తెలియజేశారు కాని ఇండియా స్త్రీలు తమ హక్కులతో పాటు నిర్వహించాల్సిన బాధ్యతలను కూడా యింకా గుర్తించవలసిన అవసరం ఉన్నదన్నారు

కనీకలు ఆరెంకు కరువునివారణకు వినియోగించేందుకుగా 125 రూపాయలు విరాళమిచ్చారు

దర్భంగా వైద్య విద్యార్థుల సమ్మె

ప్రభుత్వ హెచ్చరిక

పాట్నా, జనవరి 24

దర్భంగా వైద్యకళాశాలలో సమ్మె చేస్తున్న 400 మంది విద్యార్థులు జనవరి 27 వ తేదీలోగా తమ సమ్మెను విరమించుకొని పక్షం లో కాలపరిమితి లేకుండా కళాశాలను మూసివేయడానికి బీహార్ ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారికార్యా తెలుస్తోంది

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ బీహార్ కళ్ళ విద్యాలయం మెడికల్ డిగ్రీలను గుర్తించలేదన్న కారణంచేత విద్యార్థులు జనవరి 1 వ తేదీనుండి సమ్మెను సాగించుతున్న విషయం పాఠకులకు విదితమే

దర్భంగా ఆసుపత్రికి సంబంధించిన హాస్టల్ భవనాన్ని, నర్సులూ విద్యార్థులకు సామ్యభూతిగా సమ్మె చేయడానికి అలా చిస్తున్నట్లు తెలుస్తోంది. అలా సమ్మెచేస్తే కాపు బర్తరఫ్ చేయబడతారని, కాళ్ళతంగా ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా చేయబడతాయని వారికి హెచ్చరిక చేయబడింది

కౌన్సిలు శాంక్షను చేసిన యిండ్ల అద్దెల అమలు

విజయవాడ బ్రాంచి మున్సిపల్ కార్మికుల దీక్ష

విజయవాడ, జనవరి 26

నిన్న సాయంత్రం 5 గంటలకు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం వించిపేట రామాలయం లో జరిగింది శ్రీ యల్ వి రత్నంగారు ఉపన్యసిస్తూ, "విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ కార్మికుల విషయం లోగడ బడ్జెటుకు ముందే యింటి అద్దెలక్రింద రు 49,200 అదనం జీతాలక్రింద 3 లక్షల 55 వేల 60 రూపాయలు తీర్మానించి మద్రాస్ ప్రభుత్వానికి సిఫారసు చేసినదని, కేటి వరకు రాయబారాలద్వారా, రిమైండర్ల ద్వారా ప్రభుత్వాన్ని పత్తిడి చేస్తున్నాం లాభంలేకపోతోందని, వర్కర్స్ ప్రజా సహకారంతో ప్రభుత్వాన్ని లొంగదీయడమే ఏకైక మార్గమని హెచ్చరించారు

"జీవితం మరమిచ్చిన పూలాని వయలేదన్నట్టు" విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ తమ స్టాపుకు కామే యింటి అద్దెలు, జీతాలు పెంచకోటమున్న మద్రాసు ప్రభుత్వం కేటివరకు అంగీకరించకపోవడం ఘోరమైన విషయం ఈ సందర్భంలో కౌన్సిలర్లు అన్నిరకాల వర్కర్లకు సహాయపడేటట్టు చేస్తామన్నారు కాని హెల్తు అధికారులు కట్టణంలో ప్రబలిన అంటువ్యాధుల విషయం శ్రద్ధ తీసుకోకుండా వర్కర్స్ మీద నెపంతున్నారని, వర్కర్స్ తమ ఇంటి అద్దెలు, జీతాలతో పాటు అంటువ్యాధులనివారణకుకూడా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు

విదవ 4 గురు కమిటీ మెంబర్లు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసించారు ఇంటి అద్దె అలవెన్సు -అదనం జీతం సాధించుకోవడానికి వర్కర్స్ నిర్విరామంగా, ప్రజా అండతో ప్రభుత్వాన్ని లొంగదీసి తీరుతామని తమ దీక్షను ప్రకటించారు.

జనవరి 27 వ తేదీన వర్కర్లంతా కమిషనరుకు వద్దకు రాయబారం పోవాలని నిర్ణయం తీసుకోవడంతో సభ ముగిసింది.

ఉన్న కూలీని దిగ్గోసి కనీసకూలి వేతనాలు

గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గం విమర్శ

రేపల్లె, జనవరి 25

మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలివేతనాల ముసాయిదా ప్రస్తుతం అమలులో నున్న కూలీరేట్లను దిగగొయ్యడమేనని విమర్శిస్తూ యిటీవల పల్లెకోనలో సమావేశమైన గుంటూరుజిల్లా వ్యవసాయకూలీసంఘం కార్యవర్గం తీర్మానించింది.

జనవరి 23, 24 తేదీలలో గుంటూరు జిల్లా వ్యవసాయకూలి సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ గోరపూడి జోసెఫ్ గారి అధ్యక్షతన పల్లెకోనలో జరిగింది వివిధ సమస్యలపైన తీర్మానాలపై చర్చలు జరిగిన తదుపరి గాయి ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి

సత్యనారాంధ్ర రాష్ట్రసిద్ధికి 58 కోట్ల నిధులు కేటాయించవలసిన శ్రీ పట్టాభి రామారావు గారి కృషి, రాష్ట్రం దాటి పోకుండా ప్రయత్నాలలో పోలీసు కాల్పులకు గురై అశువులు బాసిన కృషికులకుటుంబ కి తోడ్పడుతున్నారు. కృషికులకు కనీసం కాలుకాలకుండా సాగు భూమి కొనియ వేసాలు కాలువలజన్మగల ప్రాంతాలలో జరీబు విచారణ జరిపి, నేరస్తులను శిక్షించకల సిందిగాను, కృషికుల కుటుంబాలకు నష్టపరిహారం యివ్వవలసిందిగాను డిమాండు చేసారు.

నిర్వాహక ప్రాంతాలుగా మరిగించబడుతున్న 11 జిల్లాల శిక్షాలాలలో తెలంగాణ ఉద్యమానికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని, ఆంధ్రరాజధాని, హైకోర్టు తెలంగాణ గడ్డపైనే వుండాలని కోరారు

కనీస వేతనాల చట్టం

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అటూ యిటీవల మద్రాస్ ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదాకు తమ వ్యతిరేకతను తెలియజేసారు; కోతలు, కట్టివేతలు మొదలగు ముఖ్యమైన పనులకు కనీస వేతనాలు నిర్ణయించకుండా నామమాత్రపు పనులైన దుక్కిపనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఊడ్పులకు 0-12 0 నిర్ణయించడము కనీస కూలి కాకేరపని, ఉన్నకూలిని కిగొయ్యడమేనని విమర్శించారు.

పనులవత్తిడి, వ్యవసాయకూలి ఉద్యమము వున్న గ్రామాలలో యీనాడు కూలీకి నాట్లు సమయంలో 8 మానికల నుండి 4 మానికల కూలి యిస్తున్నారు పని తీవ్రతనుబట్టి 5 మానికల ఇస్తున్న గ్రామాలుకూడా వున్నాయి కోతలకాలములో 8 మానికలకడ్డే, 4 మానికలయిస్తున్న గ్రామాలు అనేకం జిల్లాలోని అత్యధిక గ్రామాలలో 4 మానికల కూలి అమలులోవుంది అందువలన నాట్లు, కోతలుగాకల పనులకు ఏ గ్రామంలోను 4 మానికల కూలి తక్కరాదని, సర్వసామాన్యంగా అమలులో వున్న యీ కూలిని (4 మా) కనీస కూలిగా చట్టంలో రూపొందించాలని కోరారు

నూర్పిడి (మోటారుతో) సమీపంలో 6 నుండి 8 మానికల సాధించే గ్రామాలు కూడా వున్నాయి ఏ గ్రామంలోనైనా సరే 4 మానికల కూలి (భోజనంపెట్టి) కి తగ్గిన కూలి యివ్వడం జరుగడంలేదు. సర్వసామాన్యమైన కూలి 6-మానికలగా గుర్తించబడుతుంది కాబట్టి నూర్పిడికి 6 మానికల కూలిని కనీస కూలిగా నిర్ణయించాలని కోరారు.

మన పత్తిజిల్లాలో ఏ వ్యవసాయపు పనికైనా కాకపోతే (కలుపులు పగిరేలకు) 8 మానికలకూలి నిర్ణయించాలని వివరించారు.

మెట్ట ప్రాంతాలలో సర్వసామాన్యంగా యిస్తున్న 4 శేర్ల గట్టి ధాన్యాన్ని కనీసకూలిగా నిర్ణయించాలి.

నూర్పిడి పనులకొంచెం కష్టం గాబట్టిన్ని, యిప్పటికీ పెద్ద గ్రామాలలో యీ పనులకు 6 శేర్లు యివ్వడం జరుగుతోంది గాబట్టి - ఈ 6 శేర్ల గట్టి ధాన్యము కనీస కూలిగా నిర్ణయించాలి పుగాకు కాసే ప్రాంతాలలో 100 కట్టలకు (పుట్టికి) యివ్వడం 5-0 0, 5 8 0 యిస్తున్నారు. అనేక గ్రామాలలో 6 రూపాయలు కాకాలని డిమాండుచున్నది కాబట్టి పుగాకు పనులకు పుట్టికి 6-0-0 కనీస కూలిగా నిర్ణయించాలని కోరుతున్నాం ఈ రేటు అమలుకోసే ఒక్కపుట్టి 18 గంటలు పనిచేసినందుకు 2-0-0 గిట్టుతుంది.

వ్యవసాయంలో పత్తిజిల్లాలో కలుపు లాంటి పనులకు 1½ శేర్ల గట్టి ధాన్యం కూలిగా నిర్ణయించవలసి.

ప్రధానంగా కూలి విధిగా ధాన్యరూపేణాయే వుండాలి. కూలి గనుక డబ్బు ఇవ్వడానికి ఆజాడు ధాన్యానికి మార్కెటులో వున్న రేటు ప్రకారం డబ్బు యివ్వాలి.

పంచాయితీ ఎన్నికలు

పేద ప్రజల స్వేచ్ఛను అరికట్టే బహిరంగ ఎన్నికల పద్ధతిని ప్రభుత్వం అమలు జరుపుటను నిరసించారు.

పంచాయితీ బోర్డు ఎన్నికల్లో అభిప్రాయాలు పెనవేసిపోయి, పెదపల్లి లాంటి అనేక గ్రామాలలో అంతేల గారడీలు, దాన్ని సమర్థిస్తున్న ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, పెంచిన దానికి బాధ్యులైన అధికారులపై చర్యతీసుకుని అయా గ్రామాలలో తిరిగి పెన్నికలు జరుపాలని డిమాండు చేసారు మెజారిటీపార్టీని మైనారిటీగాను, మైనారిటీపార్టీని మెజారిటీగాను చిత్రించి ఎన్నికల ఫలితాలు ప్రకటించడానికి అవకాశం కల్పించే ఈ ఎన్నికల పద్ధతిని ఇప్పుడైనా సరే గ్రహించి ప్రజల అభిప్రాయాని కనుగుణంగా యికముందటనైనా రహస్య ఎన్నికల పద్ధతిని అమలుజరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేయడం జరిగింది

బంజరు సమస్య, హరిజన బడ్జెటు, కదిలర సమస్యలపైకూడా చర్చించి తీర్మానాలు చేయబడినాయి.

28 రాత్రికి గోరకపూడి జోసెఫ్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది కె మాలకొండయ్య (ఎం ఎల్ ఎ) జిల్లా వ్యవసాయ కో ఆపరేటివ్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జోసెమాషె, రేపల్లె తాలూకా వ్యవసాయ కూలీ సంఘ ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణ రావుగార్లు వివిధ సమస్యలపైన ఉపన్యసించారు

ఉపన్యాసాల అనంతరం 'నిరసనంకు అనే నాటిక ప్రదర్శించబడింది.

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ నజీబ్ ఇలా అన్నారు

"భవిష్యత్తుపై దృష్టి విశ్వాసం ఉంచండి - ఈజిప్ట్ విజేతలు కాన్నదూ తలవంచదని ప్రపంచానికి స్పష్టం చేయండి" అన్నారు

బ్రిటిష్ సామ్రాజ్యవాద అవశేషాలతో పోరాటం

మాతన పార్టీ లక్ష్యమని ఈజిప్ట్ ప్రధాని నజీబ్ ఉద్ఘాటన

కైరో, జనవరి 28

ఈజిప్ట్‌లోని బ్రిటిషు సామ్రాజ్యవాద అవశేషాలను తుదముట్టించడం, బ్రిటిషుసేనలను దేశంనుండి వెళ్ళగొట్టడం, నూతనంగా స్థాపించబడిన విమోచన సంస్థ ఆశయాలని ప్రధాని నజీబ్ నిన్న జరిగిన బహిరంగసభలో వివరించాడు

సభకు హాజరైన వేలాది ప్రజలు "సామ్రాజ్యవాదం నశించాలి" "నజీబ్ చిరస్థాయిగుగాక" అని నినాదాలు చేశారు విమోచన ఆశయంలో విహరించాయి నూతనంగా ఏర్పడ్డ విమోచన సంస్థ ఆశయాలను వివరిస్తూ ప్రధాని నజీబ్ ఇలా అన్నాడు

(రోజువార్తలు నిన్నటి ఇచ్చాము సం)

"ఈ నూతన సంస్థ జండా పై 'బహిష్కరణ, స్థిరత్వము, ప్రజా కక్షణ అను నినాదాలు చెక్కబడి ఉన్నవి ఈజిప్ట్ ప్రజల క్షేమం కోరకే ఈసంస్థ పనిచేస్తుంది ఆశయం సాధనలో ధన, ప్రాణ నష్టాన్ని మేము లెక్కచేయము" అన్నాడు

ఈజిప్ట్‌లో ఇంతవరకూ ఉన్న రాజకీయ పార్టీలన్నీ రద్దుచేయబడ్డాయి నూతన సంస్థ ఆశయాలు ఇవి

1. సైన్యంలోనుండి విదేశ సైన్యాలను వెళ్ళగొట్టుట
2. ఈజిప్ట్ సుడాన్‌ల బహిష్కారం సాధించుట
3. అంతర్జాతీయ రంగంలో న్యాయము, ధర్మమూగల శక్తిని బలపరచుట.

గత చరిత్ర

ఈజిప్ట్ రాజకీయపార్టీల గత చరిత్రను వివరిస్తూ నజీబ్ ఇలా అన్నాడు

"గత 150 సంవత్సరాలుగా ఈజిప్ట్ రాజకీయ పార్టీలు అంతర్గత పోరాటంతోనే కాలం గడిపాయి. ఈ శుభ సమయంలో ఆ విషాదగాథను చెప్పటం నాకిష్టంలేదు విజా కొంత చెప్పక తప్పదు

"గతదే బ్రిటిషువారు ఈజిప్ట్‌ను రాజకీయ రాజధాని ఇవ్వటానికి సిద్ధపడ్డారు అపుడు మన దేశంలోని రాజకీయ పార్టీలన్నీ, అధికార దాహంతో ఎగబడ్డారు ఈ అవకాశాన్ని తీసుకొని ఫారూక్ రాజు సింహాసనం కృత్యం స్థాపించాడు

"రాజకీయపార్టీలు, దేశక్షేమం విషయం మరచిపోయి, ధన సంపాదన, ప్రధానాంశం చేసుకున్నారు అన్ని పార్టీలవారుకూడ, లంచాలద్వారా, ఇతర విధాల విపరీతంగా డబ్బు సంపాదించారు ఈ విషయాలన్నీ టి నీ, ఫరూక్ రాజు గమనించాడు. అందుకు ప్రతిఫలంగా ఫరూక్ రాజు నిరంకుశత్వాన్ని ఈ పార్టీలు సహిస్తూవచ్చాయి ఇదే వారిద్దరి మధ్యగల అవగాహనమైన సంధి కనుక నే అన్ని రాజకీయపార్టీలను రద్దుచేయవలసిన నిర్ణయించింది

సామ్రాజ్యవాదుల పెత్తనం

"దేశంలోని ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని బ్రిటిషు సేనలు శాశ్వతంగా నూయెజ్‌లో మకాం చేసినవి శాశ్వతమైన స్థావరం అయింది సూయెజ్ కాలవప్రాంతరక్షణ తమ ఆశయమని చెప్పటంలో బ్రిటిషువారన్నారు ఇప్పుడు ఈ ప్రదేశ శాంతి రక్షణ దృష్ట్యా ఇక్కడ తమ సైన్యాలను ఉంచుతున్నామంటున్నారు

"ఇది మనం సహించలేము. అంతా మొదటినుండి ప్రారంభించాలి, ఇక ముందు, దేశద్రోహము ప్రజాద్రోహము జరగదని, సామ్రాజ్యవాదులతో రాజీపడటం జరగదని హామీ ఇస్తున్నాను" అని జీబ్ అన్నాడు

"కష్టజీవుల పార్టీకి మా తోడ్పాటు"

రామచంద్రపురం, జనవరి 20

కూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా మండపాడు, శేకవరం గ్రామాలలో యిటీవల తీర్థయాత్రలు జరిగాయి ఆ తీర్థ యాత్రలలో "శేకవరం - పాకల యువకులు 'కష్టజీవుల పార్టీకి మా తోడ్పాటు అంటూ డబ్బాల ద్వారా రు. 25-2-0 లు వసూలు చేసి రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీకి అందజేశారు

వంశధారా ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి

కొర్నిసభలో డిమాండు

కొర్ని, జనవరి 22

శ్రీకాకుళంజిల్లా కొర్ని గ్రామంలో యిటీవల వ్యవసాయకూలి బహిరంగసభ జరిగింది. తాలూకాలోనుండి గ్రామాల నుండి 2 వేలకుపైగా నిజాదాలిచ్చుకుంటూ వచ్చిన ప్రజల సభకు పోడ రైతాంగ సభకు శ్రీ చౌదరి జగ్గారావు అధ్యక్షత వహించారు

జిల్లాకార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరవుకాలం నుండి ఆర్థికంగా, సాంఘికంగా అణచివేయబడిన వ్యవసాయ కూలీలస్థితిని మానుపరచడానికి అయిన సంక్షేమాలంగా అతి కారంలోనున్న కాంగ్రెసు ప్రభుత్వం యేమీ కృషి చేయలేదని అన్నారు. సంవత్సరం మొత్తంమీద మూడు మూసాల మాత్రమే పనులు దొరకుతున్న శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ కూలీలకు మజూరా కూలి పని ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకొని పనులు, నీటి ఒప్పందాలు కల్పించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని అరుణుకున్నారు ప్రజాదోపిడి సాగించాలని అన్నారు.

శ్రీ యం అప్పాయి కార్యదర్శి మాట్లాడుతూ వ్యవసాయ కూలీల ఘోర ఆర్థికస్థితిని, పంచాయితీ ఎన్నికలలో ప్రజా ప్రతినిధులను కొనటానికి పెట్టిన వందలకొద్దీ అవసరాలను గురించి వివరించారు

ఈ గ్రామ పంచాయితీ పాలకవర్గాలు జరిగాలంటే వంశధారా నదిగా వరి ప్రాజెక్టులు కట్టాలని కమిటీ రేపు అభివృద్ధి చేయాలని కోరుతూ తీర్మానాలు చేసారు.

నౌపడా సాల్టువర్కర్సు యూనియన్ స్థాపన

నౌపడా, జనవరి 28

శ్రీకాకుళంజిల్లా పెర్కులితాలూకా ఉప్పు పరిశ్రమ వర్కర్ల సమావేశం యిటీవల జరిగింది సభకు శ్రీ యం రామారావు అధ్యక్షత వహించారు.

సాల్టువర్కర్ల యొక్క సమస్యలను గురించి చర్చించిన విస్తృత ముఖ్య తీర్మానాలు చేశారు.

తమ సంఘం 'నౌపడా సాల్టు వర్కర్స్ యూనియన్ అనే పేరుతో రిజిస్టరుచేయించాలని, ఒక కార్యక్రమము యేర్పాటుచేసి రిజిస్ట్రేషన్ వగైరా నిర్వహించేందుకు 7 గురితో కూడిన ఒక కమిటీని ఎన్నుకున్నారు యూనియన్ యేర్పాటును గురించి లేబరు కమిషనరుకు తెలియజేయడానికి నిర్ణయించేసారు

మంగొల్లు

మంగొల్లు వ్యవసాయ కూలీలు - యూనియనులు కలసి 2½ యకరాలు జొన్న కోతకోసి 25 మానికలు జొన్నలు కమ్యూనిస్టుపార్టీకి విరాళంగా యిచ్చారు

పద్ధతిని అమలుజరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేయడం జరిగింది

బంజరు సమస్య, హరిజన బడ్జెటు, కదిలర సమస్యలపైకూడా చర్చించి తీర్మానాలు చేయబడినాయి.

28 రాత్రికి గోరకపూడి జోసెఫ్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది కె మాలకొండయ్య (ఎం ఎల్ ఎ) జిల్లా వ్యవసాయ కో ఆపరేటివ్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జోసెమాషె, రేపల్లె తాలూకా వ్యవసాయ కూలీ సంఘ ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణ రావుగార్లు వివిధ సమస్యలపైన ఉపన్యసించారు

ఉపన్యాసాల అనంతరం 'నిరసనంకు అనే నాటిక ప్రదర్శించబడింది.

కమ్యూనిస్టు పార్టీ నిధికి కష్టజీవుల కానుకలు

బాపురపుడూరు, జనవరి 22

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బాపురపుడూరు గ్రామంలో 85 మంది మధ్యాహ్నం వరకు వరి కోతకోయగా వచ్చినవి 25-0-0లు కమ్యూనిస్టుపార్టికి విరాళంగా ఇచ్చారు వీరిలో ఒక్క వ్యవసాయకూలీలే గాక, పేద, మధ్య తరగతి రైతులు, యువకులు, వ్యాపారస్తులు, కాలేజీ స్టూడెంట్సు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నందిగామ తాలూకా గ్రామాలలో

నందిగామ తాలూకా సోమవరం గ్రామంలో పార్టీ ఫండు వసూళ్లు ప్రారంభించారు వివిధ అభిప్రాయాలు కలవారుకూడా ఉత్సాహంగా పార్టీ నిధికి వడ్లు సమర్పించారు 100 కుటుంబాల వారు 7 బస్తాల వడ్లు యిచ్చారు

ముచ్చింతల గ్రామంలో కూడా 10 బస్తాల వడ్లు పార్టీ నిధికి సమర్పించారు ఈ గ్రామం చాలా చిన్నదైన పబ్లికి ఉత్సాహంగా యిచ్చారు

దాచవరం గ్రామంలో రు 63 0 0లు పార్టీ నిధికి సమర్పించారు

శేకనపాడులో 80 మంది కోతలలో

పాలగూడెం	100 మా॥	0 నూనెలు
జగన్నాథపురం	95 మంది	96 మా॥
రంగలు	20	20 మా॥
చిన్నారావుపాలెం	50 మంది	54 మా॥
పీకలపాడు	20	18 మా॥
జుజ్జూరు	30	25 మా॥
అనిగండ్లపాడు	25	25 మా॥
మాచినేనిపాలెం	7	15 మా॥
కనకపాడు	85	70మా, 14మా॥
తోటదర్ల	25	25 మా॥
పేడ మహమ్మదుపేట	40	35 మా॥
చెన్నూ కొమ్ముపాలెం	120	96 మా॥

గ్రామాల్లో కోతలుకోసి 480 మా॥ జొన్నలు 112 రూపాయలు పార్టీ నిధికి సమర్పించారు

కడపజిల్లా టీచర్ల కడగండ్లు

కడప, జనవరి 22

కరవు ప్రాంతమైన కడప జిల్లాలో [illegible] పనులు పెర్కుతున్నారు బీద బాల బాలికలు కూడా వారి తల్లిదండ్రుల వెంట పనులకు వెళ్ళడం, పాఠశాలలో హాజరు తగ్గడమనేది సాధారణము. కాని అధికారులు మాత్రము ప్రతి ఉపాధ్యాయునికి సగటు హాజరు 20 మంది వుండవలెనే తమ చట్టమును ప్రాథమికోపాధ్యాయులపై అమలు జరుపుతున్నారు. మరి కొంతమంది ఉపాధ్యాయులను ఊహించకోయజాస్తున్నారు కొన్ని పాఠశాలలకు నోటీసులు జారీ చేయబడినవి మీరు సగటు హాజరు, రోలు అభివృద్ధిచేస్తేగాని లేనిచో తీవ్రముగా శాస్త్ర పుడుతుని తెలుపుతున్నారు.

యిప్పటికైనను పరిస్థితులను గుర్తించి సగటు హాజరు 20 నుండి 15 కు తగ్గించాలని కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ బోడాల పుల్లన్న గారు విజ్ఞప్తిచేస్తున్నారు అనేకమంది తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులే నిరుద్యోగులుగా వుండే నేటి పరిస్థితులలో, పనిచేయు ఉపాధ్యాయులకే తొలగించబూనడం అన్యాయమని ఆయన విమర్శిస్తున్నారు పాఠశాలలో బాల బాలికలకు ఉచిత భోజన పెంటర్లు ఏర్పాటుచేయడం, విద్యాభ్యాసానికి అవసరమైన వస్తువులు ఉచితంగా సప్లయి చేయడంద్వారా కొంతవరకు సగటు హాజరు అభివృద్ధి చేయవచ్చునని శ్రీ పుల్లన్నగారు సలహాఇస్తున్నారు

సభలు సమావేశాలు

సత్తెనపల్లి తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 28 వ తేదీ పెదకూరపాడులో జరుగుతుంది

రేడియో

జనవరి 28 బుధవారం

విజయవాడ (337.1 మీటర్లలో)

ఉదయము 7-0 (తె. వా); 7-15 సుప్రభాతం పలకే, 7-30 సుప్రభాతం పలకే, 8-0 (ఆం. వా), మధ్యాహ్నము 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1 0సుప్రభాతంపలకే, 1-30సుప్రభాతం పలకే, 1-40 (హిం వా), 1-50 (తె వా) 2 0 సుప్రభాతం పలకే, 2-15 ఉన్నత పాఠశాలావిద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, సాయంత్రం 5 30 టి జి ఎస్ వీరరాఘవాచారి, 5 50 కె కణ్ణన్ వేణువు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీత శిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7 0 (తె వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7 30 కల్పలత, 7 45 గ్రంథ విమర్శనము పువ్వాడ శేషగిరిరావు, 8 0 దుర్గాపతిచరిత్రాత్మక రూపకము, రచన ఎస్ ఉపేంద్రశర్మ 8-30 టి జి ఎస్ వీరరాఘవాచారి, 9 0 (ఆం వా), 9-15 వి వి కరణం, ఆలిండియా రేడియో హైదరాబాద్ సౌజన్యముతో, 9-30 సమాప్తి

మద్రాసు (బి). 370.3 మీటర్లలో

ఉదయము: 7-0 (తె వా); 7-15 ఎస్ వి వసంత కోకిల; 7-30 వీణ, మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమము, 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1-0 గీతమాలిక 1-30 (ఆం వా), 1-40 గీతమంజరి, 1 50 (తె వా), 2-0 గోటు-వాద్యం, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, (తమిళము), సాయంత్రం 5-30దస్తూరి పంట్, 6-15 తమిళిక్, 6 30 గ్రామస్థుల కార్యక్రమము, 7-0 (తె వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 30 జర్మన్ సమ్మేళనం; 7 45 శాస్త్రగ్రంథాల ప్రసంగము, బి ఎస్ త్రివిక్రమాచార్యులు, 8 0 విజయవాడ వలె, 8 30 శ్రీనివాస్, 9 30. బెల్లారి టి ఆర్ వి రాఘవులు క్లారినెట్, 10-0 కాస్త్రీయ సంగీతము, 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0 మీటర్లలో)

ఉదయము 7-0 (తె వా); 7 15 కాస్త్రీయ సంగీతము; 7 45 ఇందూప్రభాకర్, 8-0 (ఆం వా); 8-15 [illegible] 8 30 [illegible], 8-50 గీత్, 9-0 యూసుఫ్ సిద్దిక్ ఖాన్, మధ్యాహ్నము 12-30 గీత్, తుమ్రీ; 1 50 (మ వా), 1-0 కె ఎల్ సైగల్ 1 10 ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి, 1-24 గేయాలపండ, 1-50 (తె వా), సాయంత్రము 5-30 ఆర్, బచ్చో, 6-0 కిషన్‌లాల్, 6-10 స్థానిక ప్రకటనలు, 6 15 గ్రామసీమ, అప్పగిలతల నాటిక, 7-0 (తె వా), 7 15 మనందా ప్రభాకర్ 7 30 ముల్లా సిద్దిక్ ఖాన్, 7 45 (క వా), 8 0 (ఉ వా), 8-15 ప్రసంగం, 8-30 వి.బాలసుబ్రహ్మణ్య భాగవతార్ 9-0 (ఆం.వా), 9-15 నాటిక (ఉర్దూ), 9 45 కిషన్‌లాల్, 10-0 యూసుఫ్ సిద్దిక్ ఖాన్, 10-15 సమాప్తి.

గుంటూరు జిల్లా హరిజన హాస్టల్ విద్యార్థుల సభ

ఫిబ్రవరి 2 న గుంటూరులో

గుంటూరు, జనవరి 26

ఫిబ్రవరి 2 వ గుంటూరులో జిల్లా హరిజన హాస్టల్ విద్యార్థుల ప్రథమ మహాసభ జరుగుతుంది తమ సభకు శ్రీ గోపరాజు శాబదంద్రరావుగారు యం. ఎ. ("సుప్రభం" సంపాదకులు) అధ్యక్షులుగానూ, ప్రారంభకులుగ శ్రీ సి వి కె, రావు యం. యల్ సీ (మున్సిపల్ చైర్మన్, హైదరాబాద) ఆహ్వానింపబడ్డారు జిల్లాలోని హరిజన విద్యార్థులందరూ తమ తమ హాస్టల్స్ నుండి ఎందరు ప్రతినిధులు కావలసి వస్తుందో తమ దినపత్రికలకు తెలియజేయవలసిన పరచవలెనని శ్రీ జొన్నలగడ్డ రాజు లింగయ్యగారు కోరుతున్నారు

కార్యదర్శి, బాలుర హరిజన హాస్టల్ అమరావతిరోడ్డు, గుంటూరు ప్రతినిధులందరికి సూచిక భోజనము ఏర్పాటు చేయబడును

రెండవ ముద్రణ సిద్ధంగా వున్నాయి

చదవండి

నేటి పార్టీనిర్మాణం - కర్తవ్యాలు

[లాస్టింగు పీస్‌లో ప్రచురించబడిన వ్యాసం]

రచన అజయకుమార్ ఘోష్

వెల 0—2—0 [ఒక

సోవియట్ రష్యాకు పర్వ్యా సూనె అమ్మకం

అమెరికా అభ్యంతరం

వాషింగ్టన్, జనవరి 24

సోవియటు రష్యాకు పర్వ్యా తన సూనెను ఏమాత్రం అమ్మరాదని అమెరికా రాయబారి హెండర్సన్ అభ్యంతర పెట్టాడు

ఆంగ్లో-పర్షియన్ సూనె కంపెనీలో బ్రిటిష్ కాకుండా హెండర్సన్ - మసాడిక్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంభాషణలలో ప్రతిష్టంభన ఏర్పడ్డది. ఈ చర్చలతో విసిగి ముసాడిక్ తమసూనెలో కొంతభాగాన్ని సోవియట్ రష్యాకు అమ్మకానికి నూచించాడు

"కమ్యూనిస్టు దేశాలకు యుద్ధానుపయోగ వస్తువులను సప్లయి చేసే ఏ దేశంతోనూ అమెరికా వ్యాపార సంబంధాలు పెట్టుకోరాదని" లోగడ అమెరికా ప్రభుత్వం ఒక చట్టం చేసింది ఆ చట్టాన్ని చూపించి హెండర్సను, ప్రధాని ముసాడిక్‌ను బెదిరిస్తున్నాడు

ఈ సంభాషణలు వ్యర్థమైనా ఒకటి రెండు రోజులలో తేలిపోతుందని తెలుస్తున్నది

30 మంది ఆఫ్రికన్‌ల అరెస్టు

కెన్యా ప్రభుత్వ నిర్బంధ విధానం

నైరోబీ, జనవరి 25

నిన్న కెన్యా పోలీసులు 30 మంది ఆఫ్రికన్లను అరెస్టు చేశారు ఇందులో అరెస్టులు స్త్రీలుకూడా ఉన్నారు

బ్రిటిషు భూస్వామి రోజర్ ఎకిన్, అతని భార్య, కుమారుడు హత్య చేయబడ్డారు ఆఫ్రికన్లు ఈ హత్యకు కారణమని ప్రభుత్వం ఆరోపించి నిచ్చల నిషేధాలు అరెస్టులను ప్రారంభించింది

హత్య జరిగిన ప్రాంతానికి 5 మైళ్ళ దూరంలో ఈ ప్రజలు నివసిస్తున్నారు అయినప్పటికీ వీరే హంతకులని ప్రభుత్వం తేల్చి పట్టుకొన్నది

ఎల్‌గర్లీ కొండప్రాంతంలో బ్రిటిషు సైనికులు, పోలీసుల సహాయంతో గాలిస్తున్నారు

కెన్యాలో బ్రిటిషు దౌర్జన్య కాండ

లిబరల్ పార్టీ ఖండన

లండన్, జనవరి 26

కెన్యాలో బ్రిటిషు సామ్రాజ్యవాదు లవలంబిస్తున్న నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ బ్రిటిషు లిబరలుపార్టీ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

అతీర్మానంలో లిబరల్ పార్టీ కార్యవర్గం ఇలా తెలియజేసింది కెన్యాలో బ్రిటిషు సామ్రాజ్యవాదు లవలంబిస్తున్న నిర్బంధవిధానం మానవజాతికే విరుద్ధం అమాయకులైన ప్రజలు అనేక బాధలకు గురౌతారు బ్రిటిషు ప్రభుత్వం తనవిధానాన్ని మార్చి, పార్లమెంటరీ సాంప్రదాయాలను కెన్యాలో ప్రవేశపెట్టాలి," అని తీర్మానం వివరించింది

ప్రకటనలో శాంతి స్థాపనకొరకు సంస్థను స్థాపించకలేనని, ఆ సంస్థకు తగిన సైనికబలం కూడా ఉండకలేనని మరొక తీర్మానం జరిగింది

వెనుకబడిన ప్రాంతాలలో కరువు కాటకాలకు గల కారణాలను పరిశీలించకలేనని మరొక తీర్మానం ఆమోదించబడ్డది

ఈ తీర్మానాలన్నీ ఏప్రిల్‌లో జరుగబోవు లిబరల్ పార్టీ మహాసభలో ప్రవేశపెడతారు

అవసరమైతే సైన్య సమీకరణ

ఈజిప్టుప్రభుత్వ కొత్త ఉత్తర్వు

కైరో, జనవరి 25

ఏక్షణంలోనైనా సైన్య సమీకరణ చేసేహక్కు ప్రభుత్వానికిస్తూ, ఈజిప్టు ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసింది ఫలహారాలు, రవాణాసౌకర్యాలు, ఆహార పదార్థాలు ముడిపదార్థాలు మొదలైన వాటిని ప్రభుత్వం సైనిక అవసరాలకు సేకరించవచ్చునని కూడా ఈ ఉత్తర్వులో స్పష్టంచేయబడ్డది

సూడాన్‌పై బ్రిటనుకు ఈజిప్టు ప్రభుత్వం ఇచ్చవలచుకున్న సమాధానపత్రం ఒకటి రెండు రోజులలో అందజేయబడుతుందని బ్రిటిష్ సూచనలను ఈజిప్టు నిరాకరించిందని తెలుస్తున్నది

గత సంవత్సరం, సూడాన్ ప్రాంతంలో బ్రిటిషు కాల్పులవలితగా చనిపోయిన మృతవీరుల గౌరవార్థం నేడు ఈజిప్టు అంతటా ఉత్సవాలు జరుగుతున్నవి

ఇతర దేశాల సేనల్ని కొరియా రంగంలో దింపే ప్రయత్నాలు

జరిగాయని వాన్‌ఫ్లీట్

సియోల్, జనవరి 25

కొరియారంగంలో అమెరికన్ సర్వసేనాని పదవినుండి నిష్క్రమిస్తున్న జనరల్ వాన్‌ఫ్లీట్, పత్రికావిలేఖర్లతో ప్రసంగిస్తూ, మిత్రరాజ్య సమితిలోని తక్కిన దేశాలను అదనంగా సేనలను, సామగ్రిని పంపమని ఎన్నోసార్లు అర్థించానని, కాని ఎవరూ పంపలేదని బాహాటంగా

దక్షిణ కొరియా సేన ఇప్పుడు బాగా ఆరితేరిందన్నాడు

ఆంధ్రులకు వున్నవి 10 జిల్లాలేనట

ముఖ్యమంత్రి రాజాజీ అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 25

ఆంధ్రులకు వున్నవి 10 జిల్లాలు మాత్రమేనని నేటి ఉదయం ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి రాజగోపాలాచారి అభిప్రాయం ప్రకటించారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన పనులన్నీ 3, 4 నెలల్లో పూర్తి అవుతాయని కూడ రాజాజీ సూచించారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆంధ్ర ప్రాంతాలకు, శేషించిన మద్రాసు రాష్ట్ర ప్రాంతాలకు విడివిడిగా, జిల్లాలవారీగా బడ్జెటు లెక్కలు తయారు చేయవలసుంటుందని తెలిపాడు

ఆంధ్రరాష్ట్ర సమస్యపై అనేక మెమొరాండములు, ప్రసంగాలు, ప్రకటనలనుగురించి పత్రికలలో వార్తలు పడుతున్నవని, వీటన్నిటి విషయం తాను, ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం, ఇతర మంత్రులు చూసుకోగలమని రాజాజీ పేర్కొన్నారు. తమిళులలో విశ్వత అవసరమని చెప్పారు

"ఆంధ్రులు మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోదల్చుకున్నారు వారికి 10 జిల్లాలున్నవి తమిళులు తమలో తాము తగవులాడుకుంటే వారేమి పంచుకోగలరు? తమజిల్లాలనే తాము పంచుకోగలరా? అందుచేత తమిళులు మరుల విధజనశాంతం ప్రయత్నించారు ఆంధ్రరాష్ట్రనిర్మాణం తర్వాత తమిళుల మధ్య విశ్వత చాల అవసరం"అని రాజాజీ చెప్పాడు

కరాచీ విద్యార్థుల సమ్మె జయప్రదంగా ముగింపు

నిర్బంధంలోని విద్యార్థులందరినీ విడుదల చేయటానికి పాకిస్తాన్ ప్రధాని అంగీకారం

కరాచీ, జనవరి 25

లోగడ అరెస్టు చేయబడిన విద్యార్థులందరినీ వెంటనే విడుదలచేయటానికి పాకిస్తాన్ ప్రధాని అంగీకరించటంతో కరాచీ కళాశాల విద్యార్థులమ్మె నేడు జయప్రదంగా ముగిసింది

ఈ సమ్మె గురువారంనాడు ప్రారంభమైంది సుంగళవారం వరకు అనగా 6 రోజులు కొనసాగించవలెనని విద్యార్థులు మొదట నిశ్చయించారు కాని, ఈ రోజు ప్రధాని నజీముద్దీన్ ఒక ప్రకటన చేశాడు అరెస్టు చేయబడిన విద్యార్థులందరినీ వెంటనే విడుదల చేస్తానని, విద్యార్థులపై కేసులన్నీ ఉపసంహరించబడతాయని నజీముద్దీన్ అన్నాడు ఈ సమ్మెలో పాల్గొన్న విద్యార్థులపై ఎట్టి చర్యలు తీసుకోబడవని, కూడా ప్రధాని హామీ యిచ్చాడు

జనవరి 7 వ తేదీన జీతాల తగ్గింపు దలకు విద్యార్థులు చేసిన ప్రదర్శనపై పోలీసులు తుపాకులు కాల్చటంతో ఈ ఆందోళన ప్రారంభమైన విషయం పాఠకులకు విదితమే అసలు సమస్య ఐన జీతాల తగ్గింపు విషయమై, ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని ఒక ప్రకటన రెండు రోజుల క్రితమే వెలువడ్డది

విద్యార్థులపై 'నైతిక' పునరుద్ధారకుల జులుం

రాజాజీ అభిప్రాయం

మద్రాసు, జనవరి 25

'నైతికపునరుద్ధరణ' సంఘం స్వరూపాన్ని బట్టబయలుచేస్తూ కరపత్రాలు పంచిపెడుతున్న విద్యార్థులపై దాడి చేసిన విషయాన్ని విచారించి మద్రాసు స్టూడెంట్స్ అర్గనైజేషన్ వారు ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారికిచ్చిన మెమొరాండమునకు సమాధానంగా విద్యార్థి అర్గనైజేషన్ అధ్యక్షుడికి తమకరపత్రాలు పంచిపెట్టవద్దని సలహాయిస్తూ రాజాజీ వ్రాసినట్లుగా తెలుస్తున్నది

దూరదేశంనుంచి మనదేశం వచ్చి ప్రశాంతంగా వారిఆశయాలను గురించి ప్రచారం చేసుకుంటున్నపుడు విద్యార్థులు వారి అదర్శాలను విమర్శిస్తూ, కరపత్రాలు పంచిపెట్టటం నుంచిదికాదని, వాక్ స్వాతంత్ర్యం ఉన్నప్పటికీ "శాంతియుతంగా ప్రవర్తించే" విదేశీయులనికి భంగం కలుగచేసి వారితో తగాదాలు తెచ్చుకోకూడదని రాజాజీ సలహాయిచ్చినట్టు తెలుస్తున్నది

(వి వి)

విద్యార్థుల సమాధానం

మద్రాసు, జనవరి 25

"నైతిక పునరుద్ధరణ" సంఘం వారు నిన్న సాయంత్రం రాజాజీ హాలులో 'బహిరంగ సభ జరుపుటకు నిశ్చయించి కొంతమంది 'పురప్రముఖులకు' మాత్రమే ఆహ్వానాలు పంపి సభను జరుపుకున్నారు యథావిధి విద్యార్థులు ఈ నైతిక పునరుద్ధరణసంఘం బండారాన్ని గురించి కరపత్రాలు పంచిపెట్టారు

ప్రశాంతంగా రాజాజీ హాలుచుట్టు కరపత్రాలు పంచిపెడుతుండగా యిది సరక మద్రాసు విద్యార్థిపై దాడిచేసినన్న విషయాన్ని తెలిసి మద్రాసు స్టూడెంట్స్ అర్గనైజేషన్ వారు ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారికిచ్చిన మెమొరాండమునకు సమాధానంగా విద్యార్థి అర్గనైజేషన్ అధ్యక్షుడికి తమకరపత్రాలు పంచిపెట్టవద్దని సలహాయిస్తూ రాజాజీ వ్రాసినట్లుగా తెలుస్తున్నది

దూరదేశంనుంచి మనదేశం వచ్చి ప్రశాంతంగా వారిఆశయాలను గురించి ప్రచారం చేసుకుంటున్నపుడు విద్యార్థులు వారి అదర్శాలను విమర్శిస్తూ, కరపత్రాలు పంచిపెట్టటం నుంచిదికాదని, వాక్ స్వాతంత్ర్యం ఉన్నప్పటికీ "శాంతియుతంగా ప్రవర్తించే" విదేశీయులనికి భంగం కలుగచేసి వారితో తగాదాలు తెచ్చుకోకూడదని రాజాజీ సలహాయిచ్చినట్టు తెలుస్తున్నది

(వి వి)

విద్యార్థులు సమాధానం

మద్రాసు, జనవరి 25

"నైతిక పునరుద్ధరణ" సంఘం వారు నిన్న సాయంత్రం రాజాజీ హాలులో 'బహిరంగ సభ జరుపుటకు నిశ్చయించి కొంతమంది 'పురప్రముఖులకు' మాత్రమే ఆహ్వానాలు పంపి సభను జరుపుకున్నారు యథావిధి విద్యార్థులు ఈ నైతిక పునరుద్ధరణసంఘం బండారాన్ని గురించి కరపత్రాలు పంచిపెట్టారు

ప్రశాంతంగా రాజాజీ హాలుచుట్టు కరపత్రాలు పంచిపెడుతుండగా యిది సరక మద్రాసు విద్యార్థిపై దాడిచేసినన్న "బ్రిటిషు దాడి తర్కర్ల జాయకులు" డంకన్, కానన్ అనేవారు విద్యార్థులు ప్రాసిక్యూట్ చేయబడతారని బెదరించారు అంతట విద్యార్థులు అది బ్రిటిష్ అమెరికా దేశాల్లో న్యాయమయితే అయిపుండవచ్చునాని ఇండియాలో అట్టి న్యాయంలేదని, పైపెచ్చు ఆ ప్రతినిధికి ప్రాసిక్యూట్ చేయవచ్చని తిరుగు సమాధానం చెప్పగా నోరుమూయక తప్పినదిగాడు

అంతట విద్యార్థులు సభలో ప్రశాంతంగా కూర్చుని సంఘాలకు జవాబిత్తుమని ప్రశ్న అడుగగా సభలో సమాధానాలిత్తవలసినదని, అవసరమయితే వైస్రాయిగారు సంభాషణద్వారా సంఘాలను నివృత్తి చేసుకోవాలని నైతిక పునరుద్ధరణవారు జవాబు చెప్పారు (వి వి)

ఉత్తర కొరియాపై తిరిగి విషక్రిమి ప్రయోగం

టోకియో, జనవరి 25

డిసెంబరు 31 వ తేదీన ఉత్తర కొరియాలోని చోయాన్ ప్రాంతంపై జరిపిన ఒక విమాన దాడిలో అమెరికా కారు విషక్రిములను ప్రయోగించినట్లు పరిశోధన ఫలితంగా బయటపడిందని ప్యాంగ్యాంగ్ రేడియో ప్రకటించింది

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి

సింధ్రీ, జనవరి 25

ఈ నెల 10 వ తేదీలో దాదాపు రెండు లక్షల అమోనియం సల్ఫేట్‌ను సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసినట్లు ఫాక్టరీ మేనేజమెంటు ప్రకటన తెలుపుతోంది

దీనివలన 6 కోట్ల రూపాయల విదేశాలకు తరలిపోకుండా ఇండియా ప్రభుత్వం కాపాడగలుగుతోంది

హిందీభాషా వ్యాప్తికి దోహదం

చేయాలని విజయలక్ష్మి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 25

హిందీ వ్యాప్తికి కృషిచేయడం కూడా తాను ఒక సేవారంగంగా భావిస్తున్నానని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ యిక్కడ ఢిల్లీరాష్ట్ర సాహిత్య సమ్మేళన ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు

విదేశాలకు వెళ్లే అవకాశంగలవారే జాతీయ భావనయొక్క ప్రాముఖ్యతను తెలుసుకోగలుగుతారని ఆమెఅన్నారు మన భాష, సాహిత్య సంస్కృతులను అభివృద్ధి కావంతపరకూ మనం మనకు లభించిన వారిగానే పరిగణించ బడతామన్నారు

తాత్కాలికరాజధాని నిర్మాణం దండుగ

కాశీశ్వరరావుగారి వాదం

విజయవాడ, జనవరి 25

మూడుతరాంధ్ర రాజధాని నిర్మాణానికి 3 కోట్లు కెచ్చించేస్థితిలో నేడు ఆంధ్రులలేరని శ్రీ అయ్యదేవర కాశీశ్వరరావుగారు నేడొక ప్రకటన చేసారు

ఆయన ఇంకా యిలా అన్నారు

"హైదరాబాద్ నిచ్చితితో ఆవగరం విశాలాంధ్ర రాజధానిగా అవతరించే వరకు మన రాజధానిని మద్రాసులోనే వుంచుకోవడానికి మనకు హక్కువున్నది అందుచేత యీలోగా రాజధాని నిర్మాణానికి 2 కోట్లు కెచ్చిందడం దండుగ"

హైదరాబాద్ తెలుగు ప్రాంతంలో వున్నదనుటా దానిని చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా చేయాలనే వాదనలను ఆయన ఖండించారు మద్రాసు బొంబాయి కరాచీలలో హైదరాబాద్ భాషాప్రాంతంగానని కూడా ఆయన అన్నారు.

వాంచూ పర్యటన

(1 వ పేజీ తరువాయి)

జన సంఘంవారికి దెబ్బలు తగిలాయి అనంతరం తిరిగి యువజన సంఘం, కమ్యూనిస్టుపార్టీ పెద్దపూరేగింపరిపారు వాంచూ ఇక్కడనుండి కెంకటగిరి మీదుగా తిరుపతి బయలుదేరి వెళ్లారు

రాజధానిగా నెల్లూరు

వాంచూకు నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ సమర్పించిన మెమొరాండంలో ఆంధ్రులకు మద్రాసుపై హక్కువున్నదని, ఆంధ్రదేశంలో రాజధానికి అనువైన పట్టణంలేదని తెలిపారు అందుచేత ఆంధ్రరాజధానిని, హైకోర్టును మద్రాసులోనే వుంచాలని సూచించారు బార్ అసోసియేషన్ వారు తమ మెమొరాండంలో మద్రాసు నగరాన్ని కూడనది సరిహద్దుగా విభజించి, ఉత్తరభాగాన్ని ఆంధ్రరాష్ట్రానికి, దక్షిణ భాగాన్ని శేషించిన రాష్ట్రానికి ఇవ్వాలని కోరారు అలా కాకపోతే 20 ఏళ్ళపాటు మద్రాసులో ఆంధ్రరాజధాని వుంచాలని సూచించారు ఇదుకుగూడ అంగీకరించకపోతే, సర్కారుజిల్లాలకు, రాయలసీమకు మధ్యలోవున్న నెల్లూరును రాజధానిగా చేయాలన్నారు

రెడ్‌క్రాస్ సొసైటీ, భారతసేవక సంఘం, స్త్రీల మహాసభల తరపున కొంతమంది మహిళలు మెమొరాండం సమర్పిస్తూ, మద్రాసును ఆంధ్రరాజధానిగా అంగీకరించకపోతే నెల్లూరు నే రాజధానిని చేయాలన్నారు నెల్లూరులో నీటిసప్లయి సమృద్ధిగా వుందని బియ్యంలో మిగులు జిల్లాఅని తెలిపారు 11 ఆంధ్ర జిల్లాలను దృష్టిలో వుంచుకున్నపుడు నెల్లూరుకంటె విజయవాడే కేంద్రస్థానమైనప్పటికీ, అక్కడ మంచినీటి సప్లయి బాగావున్నప్పటికీ, ఆంధ్రదేశంలోఅన్ని ప్రాంతాలకంటె విజయవాడలో వేడిమి జాస్తిఅని వారు పేర్కొన్నారు

24 వేల సంతకాలతో నిడదవోలులో మహజరు

నిడదవోలు, జనవరి 25

విశాఖ పట్టణం నుంచి నెల్లూరు వెడుతున్న జట్టీస్ వాంచూ కలకత్తా మెయిలులో నిన్న సాయంత్రం ఇక్కడికి రాగానే, స్టేషన్‌లో తెలుగుప్రజలు ఉగాదిజాటికి ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని, విజయవాడలో రాజధాని వుంచాలని నినాదాలు చేశారు పోస్టర్లుకూడా ప్రదర్శించారు

వాంచూ అయటికి వచ్చి ఎత్తయిన అల్లరిమీద నిలుచుండి ప్రజలవంకకు తనను చూడటానికి అవకాశం ఇచ్చారు కమ్యూనిస్టు జాయకు దుసోరి జానాయణమూర్తిగారుమాంచూకు మెమొరాండం సమర్పిస్తూ, మద్రాసును ఉమ్మడి రాజధాని చేస్తే, ఆంధ్రులకు, తమిళులకు మధ్య విద్వేషాలు రేగుతాయని, ఆంధ్రదేశంలోని ప్రజలకు కూడ అదిఅందుబాటులోవుండదని తెలిపారు కేంద్రస్థానంలోవున్న విజయవాడలో రాజధాని పెట్టటం సమంచితమన్నారు పశ్చిమ గోదావరిజిల్లాలో 82 గ్రామాలలో 24 వేలమంది సంతకాలు చేసిన మెమొరాండంను ఆయన వాంచూకు సమర్పించారు

"రాయలసీమలో రాజధాని వుంచితే మాకు అభ్యంతరం లేదు" అని కమ్యూనిస్టు జాయకుడు సుందరయ్యగారు చెప్పలేదా అని వాంచూ అడుగగా, రాయలసీమ వాసులకు ప్రధానంగా ఆహారం అవసరమని, జానాయణమూర్తి గారు జవాబు చెప్పారు గుమిగూడినవారిలో కొందరు రాయలసీమలో పెట్టినా తమకభ్యంతరం లేదన్నారు

జిల్లా యువజనసంఘం తరపున శ్రీ సి. హైచ్ జానాయణమూర్తి గారు మెమొరాండంసమర్పిస్తూ తెలుగు ఉగాదిజాటికి విజయవాడరాజధానిగా, రాయలసీమలో హైకోర్టుతో ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని కోరారు వర్సాపుం తాలూకా కమ్యూనిస్టు కమిటీ, రైతు, వ్యవసాయకూలీ, యువజన, మహిళాసంఘాల తరపున కూడా మెమొరాండములు ఇవ్వబడినాయి

పాలకొల్లు పట్టణ ప్రజల తరపున కొన్ని వేల సంతకాలతో ఒక మహజరు పాలకొల్లు యువజన, విద్యార్థి, మున్సిపల్ వర్కర్స్ సమ్మెను 16 సంఘాల తరపున ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించబడ్డాయి పాలకొల్లు మున్సిపల్ కార్మికుల తరపున మరొక వినతి పత్రం ఇవ్వబడింది. వీటన్నిటిలో ఉగాది జాటికి విజయవాడ రాజధానిగా రాష్ట్రం ఏర్పడాలని కోరారు

భారతదేశంలో నిర్మించబడుతున్న దామోదర్ లోయ ప్రాజెక్టు నిర్మాణానికి, ప్రపంచబ్యాంకు కొత్త 1950000 డాలర్లు అప్పు ఇవ్వటానికి నిర్ణయించింది

రిపబ్లిక్ దినోత్సవం

(1 వ పేజీ తరువాయి)

అంతర్జాతీయ పరిస్థితులను ప్రస్తావించి రాష్ట్రపతి యిలా అన్నారు

మన ప్రయోజనాలకు, మన సాంప్రదాయాలకు అనుగుణ్యంగా అంతర్జాతీయ రంగంలో మనదృక్పథాన్ని గతసంవత్సరంలో మనం నిర్వహించుకుంటూ వచ్చాం కొరియాసమస్యపైమధ్యే మార్గ కనుగొనడానికి మనం ప్రయత్నం చేశాం కాని దురదృష్టవశాత్తూ యింతవరకూ ఆ విషయంలో జయం పొందలేకపోయాం

వివిధ దేశాల మధ్య గల విభేదాలను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకునేదశకు ప్రపంచం చేరుకుచ్చిందని మనం విశ్వసించుకున్నాం యుద్ధ మార్గం అన్ని దేశాల ప్రయోజనాలకు క్రమవిరుద్ధంగా పరిణమించుకుంటూనే విషయాన్ని గ్రహించే శాంతిస్థాపనం మన శక్తికొలదీ యత్నించుకున్నాం

తటస్థవాదంతోనే మనం మిలిటరీ ఒడంబడికలకూ వివిధదేశాల కూటాలకు దూరంగా ఉంటున్నాం

పాకిస్థాన్‌తో మనకుగల విభేదాలు యింతవరకూ పరిష్కారం కాన దుకు విచారపడుతున్నాం కాశ్మీర్ సమస్య యింకా పరిష్కారం కాకుండాఉండిపోయింది

స్వాతంత్ర్య పోరాట అనంతరం మన దేశం అభివృద్ధిచెందినదటూ రాష్ట్రపతి తన ప్రసంగంలో మూడు దశలను పేర్కొన్నారు విదేశీయుల ఆధీనంలో వున్న దేశం ఒక జాతీయరాజ్యంగా పరిణామం చెందడంలో, మొదటిదశ పూర్తి అయిందన్నారు. ప్రజాతంత్ర సంస్థల స్థాపనతో రెండవదశ పూర్తి అయిందన్నారు కొత్తరాజ్యాంగంక్రింద ప్రథమ జనరల్ ఎన్నికల జరగడంతో మన పురోభివృద్ధిలో మూడో దశ ప్రారంభమైందన్నారు తమ జాతీయ దేశంలో ప్రవేశ పెట్టబడిన వివిధ సంస్కరణలను ఆయన పేర్కొన్నారు

భారత రిపబ్లిక్‌కు విదేశాధిపతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 25

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు తమ శుభాకాంక్షలను తెలుపుతూ అనేక రాజ్యాధినేతలు శుభ సందేశాలను పంపించారు

స్వీడన్ రాజు, జోస్లావియా, హంగరీ, టర్కీ, ఇస్రాయిల్, బర్మా, ఇండోనేషియా అధ్యక్షులనుండి సందేశాలు వచ్చినట్లు ప్రకటించబడింది.

జపాన్ ప్రధాని నుండి కూడా ఒక సందేశం వచ్చింది

మద్రాసులో రిపబ్లిక్ ఉత్సవాలు

గవర్నరు సైనిక వందన స్వీకారం

మద్రాసు, జనవరి 26

బిలడ్ గ్రౌండ్సులో జరిగిన మిలిటరీ పెరేడ్‌తో ఈరోజు మద్రాసు నగరంలో రిపబ్లిక్ దినోత్సవాలు ప్రారంభమయ్యాయి

గవర్నర్ శ్రీ ప్రకాశ సైనిక వందనం స్వీకరించారు

సైనిక కవాతు ప్రదర్శనంలో ముఖ్యమంత్రి రాజగోపాలాచారి తదితర మంత్రులూ, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నత సివిల్, మిలిటరీ అధికారులూ పాల్గొన్నారు "జనగణమన" అనే పాటతో పతాకం అవిష్కరించ బడింది.

ఈ దృశ్యాలను దాదాపు 20 వేల స్త్రీ పురుషులు వీక్షించారు

"రాజ్యాధికారం ప్రజలదే"

ఢిల్లీలో నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 25

"ఇక పాలకులు,పాలితులూ అంటూ వుండరు రాజ్యాధికారం రాజులనుండి ప్రజలకు సంక్రమించింది ఇకనుండి ప్రజలే పాలకులు" అని తమకే భారత ప్రధానినెహ్రూ ఇక్కడ ప్రసంగిస్తూ అన్నారు

రాజధాని నగరంలో నేడు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఏర్పాటుచేయబడిన జానపద నృత్యాలల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 500 మంది స్త్రీ పురుషులను శ్రీ నెహ్రూ కలుసుకొని అభినందించారు

వారితో ప్రధాని ప్రసంగిస్తూ యిలా అన్నారు

మీరు ఇండియా రాజధాని నగరమైన ఢిల్లీకి వచ్చారు కాని ఇక్కడ రాజకీయం రాజ్యాధికారమంతా ప్రజలకే సంక్రమించింది ఇక పాలకులు పాలితులూ అంటూలేరు మీమధ్యలో పర్వతాలనుండి, కన్యాకుమారి అగ్రం వరకూ గల భూభాగమంతటినీ తమదేనని ప్రతి ఒక్కరూ భావించాలి అందరం మనదేశసౌభాగ్యంకోసం కృషి చేయాలి

నేడు మీరు ఇక్కడ సైనికులూ, కవులు, వైమానికులు ప్రదర్శనం చేయడం చూస్తారు దీనంతా మన దేశాన్ని రక్షించుకోవడానికి ఇక్కడ మీరు చూసిన విషయాలన్నీ మీమీ ప్రాంతాలకు తెలియజేసి దేశ ఐక్యతకు తోడ్పడండి

సంపాదకుడు ముద్రాపకుడు ప్రచురణకర్త — కొట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ — స్వతంత్ర కన్‌సర్న్‌ను లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్ హాంపేట విజయవాడ
సంపాదకవర్గం:— మద్దూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు)
కంఠంపాటి సత్యనారాయణ కొట్రగడ్డ రాజగోపాలరావు

కావలెను
ఒక పురాతన జీవిత భీమా సంస్థకు ఆంధ్రజిల్లాలలో ఏజంట్లుగా పనిచేయుటకు చదువుకున్నటువంటి టీచరు, తులుకబడిగల స్త్రీలు కావలెను స్త్రీలు కాకున్నట్లయితే కాపు కాం 8 ఓ/ం 'విశాలాంధ్ర' బిల్డింగ్ హౌస్ పేట పోస్టు, విజయవాడకు పంపవచ్చును

27-1 53

శ్రీమారుతి సినిమా
పరదేశి
అంజలి, నాగేశ్వరరావు
మూడు ఆటలు

శ్రీరాజ్యానాటకసమాజం
ఆదర్శం
జానకి, సావిత్రి, జగ్గయ్య, అక్కినేని
రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
నాయిల్లు
నాగయ్య, రాజకుమారి, తిరుపతిరావు
మూడు ఆటలు

శ్రీసరస్వతి
జగన్మోహిని
మూడు ఆటలు
ఉదయం
సముద్రసుందరి

శ్రీశ్రీరామమహల్
SCARAMOUCHE
పంచరంగుల చిత్రం
ఉదయం ఆటతో కాలుగు ఆటలు

బజారుధరలు

విజయవాడ, జనవరి 26

(మధ్యాహ్నం గం. 1.30)

బంగారం ధర		
మేలిమి పుట్లా	తులం	రు. 88-12-0
మూసా	,,	87-12 0
నగరాలు 1-8		61- 0-0
కెండి 100 తులములు		156- 0-0
1	తులం	1- 9-0
కృష్ణా డిస్టిక్టు ప్రొడ్యూస్ మార్కెటింగ్ బోర్డు		
ధాన్యం ధరలు		
24 సెంబరు		రు 25 8-0
వంకసన్నాలు		24- 9-0
12 సెంబరు		24- 4-0
అక్కర్లు		24- 8-0
కనుము		23 12-0
కొణామణి		23-12-0
బియ్యం ధరలు		
వంకసన్నాలు		55-0-0
12 సెంబరు		54 0-0
అక్కర్లు		54-0-0
కనుము		53-0-0
కొణామణి		53-0-0
అపరాలు		
మినుములు	240 పౌ.	69 0-0
కందులు	,,	61- 0-0
నల్లపెసలు (పెట్టిన)	240 పౌ	61-0 0
పచ్చపెసలు	230 పౌ	61-12-0
పెసరలు	225 పౌ.	61-0-0
ధనియాలు	90 పౌ.	23-0-0
పసుపు (పుట్టి)		95- 0-0
వెల్లుల్లి మణుగు		4-6-0
మిర్చి ,,	10 0-0 అగా	11 0-0
వేరుశెనగపప్పు	177 పౌ.	55-12-0
,, నూనె మణుగు		15-12-0
,, కేక్	160 పౌ.	18- 8-0
,, పుడ్డింపిండి	160 పౌ.	14- 8-0
కొబ్బరికాయలు	1000	142-0-0
పొలాకొల్లులి	,,	150-0-0
కొబ్బరినూనె	డబ్బా	30-14-0